స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి: 14 సంచిక: 146 :: హైదరాబాద్, సోమవారము 5 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

మొదటి ఇండియన్ ఏర్‌కండిషన్డు లగ్జరీబస్సు

హైదరాబాద్, జూన్ 4: అశోక్ లేల్యాండ్ కామెట్ వారు సింపన్ కంపెనీ స్టోక్ కంపెనీల సహకారంతో ఇండియాలో నిర్మించిన మొట్టమొదటి ఏర్‌కండిషన్డు లగ్జరీ బస్సు రెండు రోజుల క్రితం యిక్కడికి వచ్చింది. నిన్న కొందరు అధికారులు, అనధికారప్రముఖులు దానిలో గండిపేటకు విహారం వెళ్ళారు. నవీన విమానంలో ఉండే అన్ని సౌకర్యాలూ ఏర్‌కండిషన్డు బస్సు విలువ రు. లక్షా 80 వేలు. ఇందులో 17 గురు ప్రయాణం చేయవచ్చు ఏర్‌కండిషన్డు బస్సు ప్రస్తుతం దేశపర్యటనలో ఉంది. ఆగస్టులో యీ పర్యటన ముగుస్తుంది.

మహబూబ్‌నగర్‌లో ప్రశాంతత

పోలీసులచే 7 గురి అరెస్టు

హైదరాబాద్, జూన్ 4

మహబూబ్‌నగర్‌లో ఒక బాలిక మానభంగం సంఘటన అనంతరం ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా విధించబడిన 144 సెక్షన్ రేపు తొలగించబడుతుంది. పరిస్థితి యిప్పుడు ప్రశాంతంగానే ఉంది. ఈ కేసు సందర్భంలో 8 గురు కాలేజీ విద్యార్థులు, ఒక మాజీ పేరస్తుడు మరో ముగ్గురు అరెస్టయ్యారు. జిల్లాలో పర్యటించిన డిప్యూటీ జి. పి. శ్రీ రంగస్వామి అయ్యంగార్ నేడే నగరానికి వచ్చారు.

"వెనుకబడినవర్గాల ప్రగతిని నిరోధించ బూనడం పిచ్చితనం"

'మోకరిల్లి ఉన్నంతవరకే ఇతరులగొప్ప, లేచినిలబడ్డ మరుక్షణంలో కూలినకుప్ప': ముఖ్యమంత్రి

కుల, మత ప్రాతిపదికలపై సమావేశాలు జరుపడంపట్ల శ్రీ సంజీవయ్య వైముఖ్యం

హైదరాబాద్, జూన్ 4

"వెనుకబడిన వర్గాలూ, దళితజాతులూ అన్నీ యీనాడు తల ఎత్తుకొని రొమ్ము విరుచుకు నిలుస్తున్నాయి ఇకవారినెవ్వరూ పాదాక్రాంతులుల్ని చేసుకోజాలరు వెనుకబడిన తరగతుల ప్రగతిని నిరోధించజూడడం పిచ్చితనం; అలా ప్రయత్నిస్తే సప్తసముద్రాల అవతలికి అజాపజా లేకుండా కొట్టుకుపోవలసిందే" అని యీ సాయంత్రం అఖిల భారత ముదిరాజ కార్యకర్తల ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి.సంజీవయ్య అన్నారు.

"మనమంతా ఇన్నాళ్ళూ మోకరిల్లి ఉన్నాం కాబట్టే యీవాడు గొప్ప వాళ్ళుగా ఉన్నవాళ్ళంతా గొప్పవాళ్ళు కాగలిగారు. మనమిప్పుడు ఉన్నతిపై ఉద్యమిస్తున్నాం. మనం రొమ్ము విరిచి నిలిచిన మరుక్షణంలో గొప్పవాళ్ళ గొప్పలన్నీ కుప్పకూలిపోతాయి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలూ, దళితజాతులూ ఉద్యమించి, సంఘటితమై, వ్యవస్థీకృతమై ప్రగతి పథంలో ముందంజవేయాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తన ప్రసంగవశాత్తు కులమత ప్రాతిపదికపై సమావేశాలు జరుపడాన్ని నిరసించారు. సమావేశాల వెనుక కులమత ప్రాతిపదిక లుండడంవల్ల ప్రయోజనంకన్న ప్రమాదమే ఎక్కువ ఉంటుందని ఆయన హెచ్చరించారు.

కులతత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. కుల విభజన కొందరు స్వార్థపరులు చేసిన వెయిదమన్నారు. చతుర్వేదాల్లోగాని, షట్శాస్త్రాల్లోగాని, అష్టాదశ పురాణాల్లోగాని కుల ప్రసక్తి లేనే లేదంటూ శ్రీ సంజీవయ్య పుట్టుకవల్లగాని జందెపుపోచ ఉన్నంత మాత్రానగాని ఎవరూ బ్రాహ్మణులమని క్లెయిం చేయరాదనీ, విజ్ఞానం, బ్రహ్మజ్ఞానం, దివ్యజ్ఞానం సాధించినవారు హరిజన, గిరిజనుల్లో కూడా ఉన్నారనీ, సరస్వతికి కుల, మత విచక్షణ లేదనీ పేర్కొన్నారు.

సభాధ్యక్షత వహించిన శ్రీ కృష్ణస్వామిముదిరాజ్ మహాభారత యుద్ధములో ముదిరాజులు పాల్గొన్నారనీ, శ్రీకృష్ణదేవరాయలు, దక్షిణాదిని పాలించిన చోళ, పాండ్య రాజులు మహాభారతంలోని యయాతి వంశం వారు ముదిరాజులేననీ, ముదిరాజుల చరిత్ర 6వేల సంవత్సరాలనుండిఉన్నదనీ వివరించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. పోచయ్య స్వాగతోపన్యాసమిచ్చారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు నివేదిక సమర్పించారు.

క్రొత్త జి. ఓ. వ్యవహారం

అఖిలభారత ముదిరాజ మహాసభా కార్యకర్తల సమావేశ సందర్భమున నిన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న, (ఎం. ఎల్. ఏ) అండా ప్రతిష్ఠ చేయుచూ సంఘములోని భేదాభిప్రాయముల మరచిపోవలెననీ సంఘటిత శక్తి అవసరమన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేకింపవలసిన స్థానములు మరియు ప్రమోషన్ల గురించి అనుకూలముగా ఇటీవల వెలువడిన ప్రభుత్వ ఉత్తరువునకు భంగము కలిగినచో తీవ్రముగా ప్రతిఘటించవలెనని ఆయన ప్రబోధించారు. ఈ విషయములో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గావించిన నిర్ణయము నియమబద్ధమైనదనీ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు నను సరించివలెయనీ శ్రీలచ్చన్న చెప్పారు. రాష్ట్రములో 70 శాతము వెనుకబడిన తరగతులకు చెందినవారందరు అవసరమువచ్చినప్పుడు వారి నిర్ణయమును బలపరచుటకు సంసిద్ధులేయని ఆయన హామీ ఇస్తూ తనసహచరులగు శ్రీ పి. తిమ్మారెడ్డి వెనుకబడిన తరగతుల వారికివ్వబడిన సౌకర్యముల ప్రతిఘటించుచు పత్రికా ప్రకటనము గావించినందులకాశ్చర్యము వెల్లడించారు. కులమత భేదముల దృష్టియందుంచుకొనిన వర్గమువారు శ్రీ. ఓ. ను మార్పించుటకును, సవరణ గావించుటకును తమకు పలుకుబడిని ఉపయోగించుచున్నారని ఆయన ఆరోపించారు.

తత్పశ్చాత్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభాధ్యక్షులు శ్రీ వి వెంకట్‌స్వామి మాట్లాడుచూ వెనుకబడిన తరగతుల వారికి యీనాడు ప్రభుత్వమువారు కలిగించు సౌకర్యములయెడ అగ్రజాతులవారు అసూయపొందక పహృదయత కల్గియుండవలెనని కోరారు.

భారతదేశ వివిధ ప్రాంతముల నుండి సుమారు 1500 ప్రతినిధులు హాజరయ్యారు

శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి

ముదిరాజ మహాసభ పక్షమున ఏర్పాటు జరుపబడు శ్రీకృష్ణదేవరాయల వర్ధంత్యుత్సవము కూడా ఈ మహాసభ సందర్భమున జరుపబడెను. ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభాధ్యక్షులు శ్రీ వి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు శ్రీ యం. బలవంతరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు, శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజు (మాజీ మేయర్) చిరంజీవి వివేకానంద ప్రసంగించారు.

హెచ్.ఎస్.ఎస్.సి. మల్టీపర్పస్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 4

1961 మార్చి-ఏప్రిల్‌లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ (హైదరాబాద్) సెకండరీ విద్యాబోర్డు నిర్వహించిన మల్టీపర్పస్ పరీక్షా ఫలితాలు ఈదిగువ ప్రకటించబడుతున్నవి:

ఫలితాల వివరణ

ఈసారి హెచ్.ఎస్ సి. మల్టీపర్పస్ పరీక్షలకు పాఠశాలలనుండి 2731 మంది హాజరు కాగా 1439 మంది అంటే 52.7 శాతం ఉత్తీర్ణులయ్యారు. (వీరిలో ప్రథమ 188, ద్వితీయ 759, తృతీయ 495). ప్రయివేటు అభ్యర్థులు 1880 మంది హాజరుకాగా 865 మంది అంటే 46 శాతం ప్యాసయ్యారు. (వీరిలో ద్వితీయ 17, తృతీయ 848)

ఇందులో ఫలితాలు ఆపబడిన అభ్యర్థులు చేర్చబడలేదు.

ప్రథమ శ్రేణి

ఈక్రింది ముగ్గురు విద్యార్థులు పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఆక్రమించారు:

2738 శ్రీ కె. పరిఖ్ (మహబూబ్ కళాశాల మల్టీపర్పస్ హైస్కూలు హైదరాబాద్).

2728 ఎమ్. ఇ. మధుసూదన్ (కళాశాల మల్టీపర్పస్ .ఖు, నిజాంద్రాబాద్).

2729 వి. సూర్యనారాయణ (కాలుర మల్టీపర్పస్ హైదరాబాద్).

85 197 356 690 708 805 39 40 41 44 55 56 72 73 75 80 81 82 975 82 96 97.

1075 82 84 87 1112 17 44 1237 40 42 43 64 76 1330 31 38 42 92 1438 62 83 93 99 1509 38 48 49 53 54 56 63 75 81 1652 76 91 1714 25 34 37 38 52 58 60 63 65 67 68 76 77 82 99 1800 8 1902 4 47 52 65 68 70 85

2021 24 2141 2225 91 93 2323 36 37 38 95 99 2406 7 12 15 27 28 33 42 69 76 77 78 79 82 89 91 93 2500 7 22 23 24 27 32 48 50 53 91 2600 4 5 9 11 16 19 28 54 55 58 59 60 61 62 67 71 72 89 96 2710 42 46 48 50 51 56 59 68 82 83 2806 8 10 11 14 15 20 23 32 34 35 36 38 45 51 52 53 57 70 71 88 97 2902 13 15 22 37 48.

(4 వ పేజీ చూడుడు)

ఎం. ఏ; ఎం. ఎస్సి ఎం.కాం ఫలితాలు

హైదరాబాద్, జూన్ 4

ఎమ్ ఎస్‌సి. ఫిజిక్సు మరియు జూఆలజీ (ప్రథమ, ద్వితీయ), ఎమ్. ఎస్‌సి. అగ్రికల్చర్ (ప్రథమ) పరీక్షా ఫలితాలు దిగువ నీయబడినవి.

ఎమ్. ఎస్సి

ప్రీవియస్ ఫిజిక్సు

83 84 91 92 93 94 95 97 98 100 1 2 3 4.

ఫైనల్ ఫిజిక్సు

మెరిట్ వారిగా ప్రథమ శ్రేణి: 214 ఎస్. మొహిదిఅలి, 198 ఎస్. రమా, 200 పి. రామచంద్రరావు, 205 బి. ఆర్. లక్ష్మి, 215 కె. రామానుజరావు, 213 ఎమ్. శేషగిరిరావు, 207 సి. పి. గోపాలరామన్, 202 డి. పాండురంగం.

ద్వితీయ: 194 95 96 97 99 201 3 4 6 10 11 16.

తృతీయ: 209.

ప్రీవియస్ జూఆలజీ

114 15 16 17 18 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 239.

ఫైనల్ జూఆలజీ

మెరిట్ వారిగా ప్రథమ శ్రేణి 234 గ్యాని సుబ్రహ్మణ్యం 225 ఎన్. వాసుదేవరావు, 238 సయ్యద్ షాహుసేన్ ఖాదరి, 228 ఎం. కమలాకుమారి, 236 శాంతాకుమారి, 229 ఎఫ్. జరీన్, 237 మహ్మద్ ముస్తఫా అలీఖాన్.

ద్వితీయశ్రేణి: 222 23 24 26 27 30 31 32 33 35.

అగ్రికల్చర్ ప్రీవియస్

2 3 6 8 9 10 11 12 13 14 15 16 17 18 19.

ఎమ్.కాం

ప్రీవియస్

1 2 3 5 6 8 9 12 13 15 18.

ఫైనల్

ప్రథమ: 47 మనోహర్ దయాళ్ గోయల్.

ద్వితీయ: 23 27 28 31 35 36 37 41 44.

తృతీయ: 22 25 26 29 33 38 40 42 48.

ఎమ్.ఏ

ప్రీవియస్ ఇంగ్లీషు

258 61 64 66 68 72 73 74 75 76 79 81 85 88 91 95.

ఫైనల్ ఇంగ్లీషు

ద్వితీయ: 5 12 22.

తృతీయ: 4 6 9 10 11 13 14 16 20 21 25 255

ప్రీవియస్ సంస్కృతం

356 58 60 61 64 708

ఫైనల్ సంస్కృతం

మెరిట్ వారిగా ప్రథమ శ్రేణి: 84 వార్ష్ణాథ్ మిశ్రా 79 గోవింద్ తెలాలె.

ద్వితీయ: 75 76 78 80 81 83.

తృతీయ: 82 85.

ప్రీవియస్ ఎకనామిక్సు

456 59 60 62 64 66 67 68 69 70 72 73 74 75 76 77 78 83 85 86 87 88 89 94 95 97 98 99 503 9 10 11 12 18 21 24 25 27 29 33 36 39 44 45.

ఫైనల్ ఎకనామిక్సు

ప్రథమ: 149 టి. కృష్ణయ్య.

ద్వితీయ: 123 36 38 39 40 41 45 50 57.

తృతీయ: 122 24 25 26 27 28 29 30 31 32 33 34 35 37 42 43 44 46 47 48 51 52 53 54 55 56 58 59 60 61 62.

ప్రీవియస్ అరబ్బి

256 257.

ఫైనల్ అరబ్బి

ప్రథమ: 1 మహమూద్ హుసేన్

ద్వితీయ: 2 3.

ప్రీవియస్ పర్షియన్

354

ఫైనల్ పర్షియన్

ద్వితీయ: 73

ప్రీవియస్ చరిత్ర

555 56 57 58 59 64 65 66 70 71 74 76 78 80 81.

ఫైనల్ చరిత్ర

ద్వితీయ: 174 76 82 85 88

తృతీయ: 175 77 79 80 87 89 90

దిగువ నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

191 92 93 94.

ప్రీవియస్ మరాఠి

349 50 51 52 53.

ఫైనల్ తెలుగు

ప్రథమ: 94. పి. ఎల్. నరసింహశాస్త్రి.

ద్వితీయ: 86 87 88 89 90 91 92 95 97.

తృతీయ: 96 100 1 4 5 6 7 8.

హైదరాబాదు, జూన్ 4

కడపజిల్లా కడపతాలూకా అక్కాయపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ యస్. ఖాదర్ సాహెబ్‌ను 20-6-1961 తేదీ నుంచి ఆపదవి నుండి తొలగిస్తూ స్థానిక పరిపాలనాశాఖ డైరెక్టరు ఉదేశించారు.

జపాన్‌లో భారీయెత్తున ప్రదర్శనలు

58 గురు పోలీసులు, 249 గురు ప్రదర్శకులు గాయపడిన వైనం

టోకియో, జూన్ 4

రాజకీయ విప్లవాలను నిషేధించుటకు ప్రభుత్వం ఉద్దేశించిన బిల్లుకు వ్యతిరేకముగా వామపక్షాలు దేశమంతటా నిర్వహిస్తున్న ప్రదర్శనలలో నిన్న కనీసం 58 మంది పోలీసులు గాయపడినారని తెలిసింది.

ప్రదర్శకులకు, పోలీసులకు జరిగిన ఘర్షణలలో మరో 249 మంది గాయపడినారని టోకియో విద్యార్థిసంఘాలు అంటున్నవి.

600 నగరాలు, పౌరులలో 40 లక్షలమంది ప్రదర్శనలలో పాల్గొన్నారని జపాన్ టేర్డ్ యూనియన్ వామపక్ష జనరల్ కౌన్సిల్ పేర్కొన్నది. కాని అధికారిక్యా లెలువడిన వర్గికటనలను బట్టి 187 ప్రదేశాలలో 120 వేల మంది ప్రదర్శనలు చేశారని యుండి.

తెలంగాణాలో సత్వర మద్యనిషేధం

రాష్ట్ర సర్వోదయ నాయకుల చిరఅభ్యర్థన

హైదరాబాద్, జూన్ 4

తెలంగాణా 9 జిల్లాలలో కూడా మద్యనిషేధాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలనీ, దీనివల్ల ఎక్సయిజు ఆదాయం లోపిస్తుందనే సాకు కూడదనీ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ నాయకులు నేడు కోరారు.

ఎక్సయిజు ఆదాయం ప్రజల జీవన స్థాయిని పెంపొందించేందుకు ఉపయోగించే ధనమే కావున మద్యనిషేధము ద్వారా ఆ లక్ష్యం పరోక్షంగా నేకూరగలదని వీరు పేర్కొన్నారు. నేడు శ్రీయుతులు సాధు సుబ్రహ్మణ్యం, ఉమ్మెత్తల కేశవరావు, ప్రభాకర్జీలు విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రాంతంలో నీరా సొసైటీ పథకం విఫలించినంత మాత్రాన తెలంగాణలో మద్య నిషేధాన్ని వ్యతిరేకించరాదనికూడా వీరు తెలిపారు. మొదట్లో నీరా సొసైటీ పథకాన్ని నిర్దుష్టంగా అమలుజరపాలనీ, తరువాత వాటిని క్రమంగా కాటిబెల్లం ఉత్పత్తి కేంద్రాలుగా మార్చాలనీ వీరు సూచించారు. కాటిబెల్లం, కాటి చక్కెర పరిశ్రమలు లాభదాయకాలని రాష్ట్ర మద్యనిషేధ, కాటిబెల్లం పరిశ్రమల అభివృద్ధి బోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్షులైన శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ కేశవరావు వివరించారు. ఈ బోర్డువారు భూదానోద్యమ ఉన్నపల్లి పోచంపల్లిలో నిర్వహిస్తున్న నీరా సొసైటీ విజయవంతంగా జరుపుతున్నదనీ, యీ సొసైటీలో సభ్యులుగా ఉన్న గీత పారిశ్రామికులు ఇదివరకు వెలకు 40 రూపాయలలోపు ఆర్జించేవారు యిప్పుడు రోజుకు రు 8 ఆర్జిస్తున్నారనీ వీరు తెలిపారు ఈ సొసైటీవారే హైదరాబాదుకు రోజూ 150 గ్యాలన్ల నీరా సప్లయి చేస్తున్నారట. నీరాలోని సుపోషకత వల్ల దాని వాడకం నగరంలో అధికమవుతున్నట్లు వీరు చెప్పారు

రాష్ట్ర ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు కార్యదర్శి శ్రీ.టి సాంబయ్య అఖిలభారత కాటిబెల్లం సహకార మహాసంఘ కార్యదర్శి శ్రీ చుండి జగన్నాథంకూడా హాజరయ్యారు. శ్రీ జగన్నాథం కార్యాలయము హైదరాబాదుకు మార్చబడిన సందర్భముగా యీ విలేఖరుల గోష్ఠి ఆనంతరము నీరా విందు జరిగింది.

ఆక్టాయి పన్ను రద్దు పరచాలి

తెలంగాణా మున్సిపల్ అధ్యక్షుల సమావేశంలో తీర్మానం

హైదరాబాదు, జూన్ 4

అన్ని నగర మున్సిపాలిటీలచే అమలుపరచబడుతున్న ఆక్టాయ్ పన్నును రద్దు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణా ప్రాంతానికి చెందిన మున్సిపాలిటీల నాయకులు, ఉపనాయకులు నేడు యిక్కడ సమావేశమై ఒక తీర్మానము చేశారు. గాంధీభవన్‌లో జరిగిన యీ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్నంరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాలశాఖను చూస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరం సంజీవయ్య సమావేశానికి హాజరైనారు. తీర్మానంలో ఆక్టాయ్ పన్ను విధింపువల్ల వ్యాపార రవాణాలకు, పరిశ్రమలకు యీ ప్రాంతంలో తీరని యిబ్బందులు ఏర్పడుతున్నాయని,పారిశ్రామికాభ్యున్నతి సాధించడానికి వీలుగా యీ పన్ను రద్దు చేయాలని కోరుతూ పన్ను రద్దు అయిన కారణాన మున్సిపల్ నిధులకు యేర్పడే లోటును భర్తీ చేయడానికి డ్యూటీ సర్‌చార్జి, అమ్మకం పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని మున్సిపల్ శాఖాలకు జమ చేయవలసిందని సూచించబడినది.

ఈ తీర్మానంలో పేర్కొన్న అంశాలను ప్రభుత్వ దృష్టిలోకి తీసుకువెళ్ళడానికి యీ క్రింది వారితో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించటం జరిగింది

శ్రీయుతులు కె. పర్వతప్ప (కన్వీనర్) ఖాజీఖమీరుద్దీన్, జె పోసెట్టి సత్తూరు రంగయ్య, కె. వి. గంగాధర్, యం. రాములు, వెంకటనారాయణ (సభ్యులు).

తెలంగాణా ప్రాంతానికి చెందిన మున్సిపల్ చైర్మన్ ఛేంబర్‌ను నెలకొల్పుటకు అవసరమైన యేర్పాట్లు చేయడానికి యీ క్రింది సభ్యులతో కూడిన ఒక ఉపసంఘం యేర్పాటు చేయబడినది:

శ్రీయుతులు వెంకటనారాయణ (సమావేశకర్త), యం. రాములు, కె. వి. గంగాధర్ (సభ్యులు).

అస్సాం భాషా వివాద పరిష్కారం

అందరికీ ఆమోదయోగ్యంగాకుదరకున్న ప్రధాని సూచన తప్పనిసరి అవుతుందని శ్రీసంజీవరెడ్డి

మద్రాసు, జూన్ 4

అస్సాం భాషా వివాద విషయంలో అందరికీ ఆమోదయోగ్యంగా యేవిధమైన పరిష్కారం కుదరకపోతే ప్రధాని శ్రీ నెహ్రూ సూచనను అందరూ తప్పనిసరిగా అంగీకరించి ఆచరణలో పెట్టాల్సి యుంటుందని నిన్న యిచటికి విచ్చేసిన శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో చెప్పారు.

"అస్సాం భాషాచట్టం ఆమోదింపబడింది. గవర్నర్ కూడ దానికి ఆమోద ముద్ర వేశారు. ఈచట్టము ఒకరోజులో అమలు జరిగేది కాదు. క్రమము నమలుపరచు పనిలో జాప్యం జరుగుతుంది. ఇట్టి జాప్యమునకు అస్సాం స్నేహితులు సుముఖులుగా మున్నారు. బెంగాల్ వారు దీనినంగీకరించాలి" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

"అస్సాంభాషాసమస్య గడ్డుసమస్య దాని పావశాళంగా యోచించాలి అస్సాం సరిహద్దురాష్ట్రము గనుక దేశమంతా యీసమస్య పరిష్కారాన్ని కోరుచున్నది. ఆవేశాలు అతమై ప్రాంత వాతావరణం వెలకొంటే అది పాధ్యం అని రెడ్డిగారు తెల్పారు.

శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీనుండి హైదరాబాదు మీదుగా నిన్న యిచటికి వచ్చి రైలులో కడపకు వెళ్లారు.

కేరళ సభాపతి విషయం పునః పరిశీలన

కేరళ శాసనసభ సభాధ్యక్షునిఎన్నికకు సంబంధించిన విషయాన్నంతా న్యాయ సమైక్యతా సంఘ నివేదిక దృష్ట్యా కేరళ కాంగ్రెస్ పార్టీ పునః పరిశీలించాల్సి యుంటుందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఉపమ్యే ఏ. ఐ. సి. సి ఆమోదించిన జాతీయ సమైకతా సంఘ నివేదిక కుల తత్వాన్ని రూపు మాపుటకు ప్రాధాన్యము నిచ్చింది. ఏ. ఐ. సి. సి. తీర్మానమును కేరళ కాంగ్రెస్ వారితో సహా అందరూ ఒక ఆదేశంగా పరిగణించి ఉన్నదున్నట్లు అంగీకరించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

"కేరళ మధ్యాంతర ఎన్నికలకు ముందు అచటి కమ్యూనిస్టు ప్రతికూల పక్షాలతో ఒక విధమైన ఒడంబడిక కాంగ్రెస్ చేసుకోలేదా?" అనిప్రశ్నించ అప్పటి పరిస్థితులు వేరని, కాంగ్రెస్‌కు గెలిచే నమ్మకంలేని స్థానాలుమాత్రమే కమ్యూనిస్టేతర పక్షాలకు వదలబడినాయని, జబల్‌పూర్ సంఘటనల తరువాత ఒక నూతనాంశం బయలుపడిందని, యీ సంఘటనలను దృష్టిలో నుంచుకు ముందుజాగ్రత్తపడాల్సియుందని శ్రీ సంజీవరెడ్డి జవాబుచెప్పారు.

ముస్లిం కన్వెన్షన్ విషయమయి ప్రశ్నించగా కాంగ్రెస్ వాదులలోనే దాన్నిగురించి భిన్నాభిప్రాయాలున్నాయని ఆయన అన్నారు.

కేరళ శాసనసభాధ్యక్షత

శ్రీ సంజీవరెడ్డి యిచటికి విచ్చేసిన విమానంలో ప్రయాణించిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళై విలేఖరులతో ముచ్చటిస్తూ కాంగ్రెస్ పి. ఎస్. పి ముస్లింలీగ్ పార్టీలకు ఆమోదయోగ్యమయినవ్యక్తిని కేరళ శాసనసభాధ్యక్షులుగా ఎన్నుకొనుటలో చిక్కేమీ లేదన్నారు.

త్రివేంద్రంకు తిరిగి వెళ్ళిన తరువాత ముస్లింలీగ్‌తో సంప్రదించి అందరికీ యిష్టమైన వ్యక్తిని నిర్ణయించనున్నట్లు ఆయన తెలిపారు.

"లీగ్‌తో ఏదైనఒడంబడిక చేసుకోబడిందా"? అని ప్రశ్నించగా కమ్యూనిస్టేతరులంతా కలిసి ఎన్నికల్లోపాటి చేసినపుడు ఒకఅంగీకారం కుదిరిందని, ఆ అంగీకారాన్ని ఎంతవరకు పాటించాలి" అనేది యిపుడొక సమస్య అని ఆయన చెప్పారు.

రానున్న కేరళ పార్లమెంటు ఎన్నికలకు కొందరుఅభ్యర్థులను పోటీ పెట్టవచ్చు. ఈ పోటీలై "ప్రస్తుతం మిశ్రమ మంత్రివర్గాన్ని యేర్పాటు చేసుకున్న పార్టీలు ఏదైన ఒడంబడిక చేసుకుంటారా?" అని ప్రశ్నించగా అలాకాకున్న ఓడిపోవుట తథ్యమన్నారు.

కాచార్ నాయకులు తమ డిమాండుకు తగ్గరట

శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రికి స్పష్టీకరణ: అస్సాం నాయకులతో చర్చలకు గౌహతి ప్రయాణం

సిల్చార్, జూన్ 4

గత రెండు దినాలుగా కాచార్ జిల్లా ప్రతినిధులు, బ్రహ్మపుత్ర లోయ ప్రాంతం ప్రతినిధులతో మొత్తంపై 6 గంటలపాటు భాషా సమస్యపై చర్చలు జరిపిన కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి నేడు గౌహతికి వెళ్ళారు.

గౌహతిలో ప్రదేశ్ కాంగ్రెసు నాయకులతోను, ఆ తరువాత షిల్లాంగ్‌లో అస్సాం ప్రభుత్వ నాయకులతోను శ్రీ శాస్త్రి సంప్రదిస్తారు. ఆపిమ్మట ఢిల్లీ వెళ్ళి ప్రధానిసహితానికి అన్ని విషయాలూ నివేదిస్తారు.

శ్రీశాస్త్రి గౌహతికి ప్రయాణమై వెళ్తూ చేసిన ఒక ప్రకటనలో అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారము త్వరలో సాధింపబడగల అవకాశాలున్నాయని ఆశాభావం వెల్లడించారు. అంతకుమునుపు ఆయన కొందరు ప్రతినిధులతో మాట్లాడుతూ కృష్ణేవ్-కెన్నడీలవంటి ఉత్తర దక్షిణ ధ్రువాలవంటి తత్వాలవారి మధ్యనే ఒడంబడికకు ప్రయత్నాలు జరుగుచున్నపుడు యీ చిన్న భాషా సమస్య తీరకపోవడమేమిటని ఆశ్చర్యం ప్రకటించారట.

అస్సాం రాష్ట్రంలో బెంగాలీని కూడా అధికార భాషగా ప్రకటించడం తప్ప మరేవిధముగానూ

(4 వ పేజీ చూడుడు)

పాండిచెరి ప్రభుత్వానికి హెచ్చు అధికారాలు

న్యూఢిల్లీ, జూన్ 4

పాండిచెరి కౌన్సిలర్ ప్రభుత్వానికి, శాసనసభకు త్వరలో హెచ్చు అధికారాలు యివ్వబడుతున్నట్లు తెలిసినది

పాండిచెరి కౌన్సిలర్‌లు ప్రధాని శ్రీ నెహ్రూతో పాండిచెరి పరిపాలనా సమస్యలను గూర్చి చర్చించినప్పుడు ఆయన ఈ విషయమై హామీ యిచ్చారట.

హైద్రాబాదు కేంద్రచేనేత సహకార సంఘ విలీన వ్యవహారం

శ్రీ గుంటుక నరసయ్య పంతులుచే ఆంధ్రనాయకుల ప్రకటనల ఖండన

హైద్రాబాద్, జూన్ 4

"హైద్రాబాదు అపెక్సు సహకార సంఘ విలీనానికై నిర్బంధము". అనే శీర్షికన చిత్తూరునుండి వెలువడే ఆంధ్రప్రభలో మే 24న శ్రీప్రగడ కోటయ్యాది సప్తకం చేసిన ప్రకటన పూర్తిగ అబద్ధమని "రాష్ట్ర చేనేత కాంగ్రెసు సంఘాల వ్యవహారాలు" అనే శీర్షికతో అసమావేశములో ప్రత్యక్షంగానున్న శ్రీబి. వెంకట నరసయ్య మే 29న చేసిన ప్రకటనవల్ల సుస్పష్టముగా తెలిసినదని రాష్ట్ర చేనేత సలహాబోర్డు సభ్యులకు వారి ప్రకటనను చూచిన పిమ్మట శ్రీ కోటయ్య వగైరాల ప్రకటనలలోని అంతర్యము స్పష్టమైనదనుఁ, వారి ప్రకటనలో హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘమునుగూర్చి కొన్ని అబద్ధాలున్నవని హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు ఒక పత్రికా ప్రకటన చేశారు.

పై రెండు సంఘాలను త్వరగా విలీనము చేయాలని, మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అగిరథ ప్రయత్నము చేయుచున్నారని, 1956-57 ఆడిటు నివేదికనుబట్టి హైదరాబాదు అపెక్సు చేనేత సహకార సంఘానికి రు. 11.14 లక్షల నష్టము వచ్చినట్లు పత్రికాప్రకటనవల్ల తెలిసినదని, యీ సంఘానికి రావలసిన బాకీ బాపుకు 8 లక్షలుగా వున్న విషయము కూడ కొంత అనుమానాస్పదముగా వుందని, యీసంఘానికి యింత పెద్ద మొత్తము నష్టము రావడము అసంభవమని, యీ కారణాలగూర్చి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని, రాష్ట్ర సహకారశాఖ రిజిస్ట్రారు ఇదివరకు ప్రభుత్వమునకు ఒక నివేదిక పంపారని, కాని ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకుండా యీ విషయాన్ని మత్యపెట్టటానికి యత్నిస్తూ వుంటని, మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ యీ శాఖను నిర్వహిస్తున్నందున ఇటువంటి అవకతవకలకు కారణమైనదని, హైదరాబాదు సంఘ ఆర్థిక పరిస్థితి పరిశీలించేందున యీ సంఘానికి 270మంజూరీ చేసేందుకు రిజర్వు బ్యాంకు తిరస్కరిస్తూ యీ సంఘాన్ని రద్దుచేయుమని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిందని, పరిస్థితి యిట్లుండగా మంత్రి, తన పలుకుబడిని ఉపయోగించి పై సంస్థను ఆంధ్ర అపెక్సు చేనేత సహకార సంఘముతో విలీనము చేయడానికి తీవ్రముగా యత్నిస్తున్నారని శ్రీ వెంకట నరసయ్య ఆరోపణలు చేశారు.

"ఇందు మొదటి ఆరోపణ, మంత్రి శ్రీ లక్ష్మణ్ బాపూజీగారు హైదరాబాదు అపెక్సు సంఘమును ఆంధ్ర అపెక్సు సంఘములో విలీనము చేయ శీఘ్రముగా అగిరథ ప్రయత్నముచేయడము, ఈఅపోహ అతర్కాల అబద్ధము. ఆంధ్ర అపెక్సు సంఘములో విలీనమగుటకు తెలంగాణాలోని ప్రముఖులు గాని, పారిశ్రామికులుగాని ఎప్పటికి ఉవ్విళ్ళూరరు. దానివల్ల తెలంగాణా వారికి లభించేది యేమియులేదు. పైగా ఆంధ్ర సంఘము కేవలము పరిశ్రమేతరులపై - డిపార్టుమెంటుపై అవలంబితమై యున్న వ్యవస్థ. హైదరాబాదు సంస్థ స్వావలంబనము స్వయము కృషిపై ఆధారపడి యున్నది. అదికాక, ఆంధ్ర నాయకులపై ఆశలుకూడ వీరికి లేవు. కారణము వారి నైజము వారి ప్రకటనలే తెలుపుచున్నవి. ఆంధ్ర రాష్ట్ర అవతరణ రోజులలోనే మేమీ విషయమును చక్కగా అర్థము చేసుకున్నాము. రాయలసీమ ప్రాంత సోదరుల అనుభవాలు కొట్టవచ్చినట్లు చెప్పకనే చెప్పుచున్నవి. పరిస్థితి ఇట్లుండియు యీమతానీయులు యీప్రకారముగా ప్రకటించుచున్నారంటే, అందులోగల రహస్యము వారికిగాని మాకుగాని తెలిసినదే. రాయలసీమ, తెలంగాణా సోదరులు ఏకమైనవాడు ఆంధ్ర ప్రాంతీయ నాయకుల పెత్తనములకు విఘాతమేర్పడుననునదే ఆ రహస్యం."

"ఇక 1956-57 ఆడిట్ నివేదికను బట్టి హైదరాబాదు సంఘమునకు 11.14 లక్షలు నష్టము వచ్చినదనేది అబద్ధము. యీ ఆడిట్ నివేదిక వీరి అభూత కల్పనము. అసలు అవసంవత్సరము నష్టమేమీలేదు. సరికదా, రు. 88,888-58 న. పై. ల నికర లాభము కలదు. సంస్థ ఆరంభము నుండి అనగా 1950 నుండి 1952 సంవత్సరము వరకు 8 లక్షల రూపాయల లాభము వచ్చియుండెను. కాని 1953 మరియు 54 సంవత్సరాలలో రూ. 8 లక్షల నష్టము వచ్చినది. లాభము మరియు నష్టమును గమనించి చూచిన, సదరున నష్టములేదు. ఈ పైనష్టముకూడ వలవచ్చినదే; దానికి కారణాలేమైనవి వ్యవహారజ్ఞులందరికి తెలిసినదే. మాలు ధరలు పడిపోవుటచే సంభవించిన నష్టము ఇది. యీనష్టము యీ ఒక్క రాష్ట్రసంఘమునకేకాదు, అన్ని రాష్ట్ర సంఘాలకు వారి నిల్వలనుబట్టి వచ్చినది. ఇదియేమి రహస్యముకాదు 8 లక్షల దాని బాకీలు కూడ నిజముకాదు."

"ఈ నష్టానికి కారణాలులేవని నష్టమునకు బాధ్యులైన వారిపై చర్య తీసుకొనవలయునని, రాష్ట్రరిజిస్ట్రారు ప్రభుత్వమునకు వ్రాసినదనేదికూడ శుద్ధ అబద్ధము. ఇదికాక రిజర్వు బ్యాంకు యీసంఘమును రద్దు చేయుమని సూచించినదికూడ పూర్తి అబద్ధము. యీ విషయాలను సుస్పష్టముగా రాష్ట్ర హ్యాండ్లూమ్స్ డైరెక్టరుగారు ప్రకటించివారు కూడ. యిందులో కొందరికి మేము స్వయముగా నివేదించుకొన్నాముకూడా. అయినను, మా ఆంధ్ర నాయకులకు యదార్థము దృగ్గోచరమైనట్లులేదు. కండ్లుండి చూడలేని, చెవులుండియు వినలేని యీ పెద్దల విచిత్ర నడవడికే మని వగచేది?"

"ఇక ప్రభుత్వమునకు రాష్ట్ర రిజిస్ట్రారు హైదరాబాదు సంఘ నష్టమునుగూర్చి బాధ్యులైన వారిపై చర్యతీసుకొనవలయునని వ్రాసినదానిని మత్యపెట్టుచున్నారని ప్రభుత్వము పైగూడ వీరు ఆరోపణ చేయుచున్నారు. దీనిని బట్టి వీరి దృష్టిలో ప్రభుత్వముకూడ మాతో లాలూచీ పడినదని గదా! ఇట్టి విపరీతమెక్కడ జరగ వీలున్నది. ఒక్క మా ఆంధ్ర నాయకులలోతప్ప! రెండవది, శ్రీ లక్ష్మణ్ బాపూజీ యీశాఖను నిర్వహిస్తూ వున్నందున యిట్టి అవకతవకలు జరుగుచున్నవట! శ్రీ లక్ష్మణ్ బాపూజీ మంత్రిగా 1960 జనవరి నెల నుండి మంత్రి మండలిలో చేరినారు. అసలు యీ వ్యవహారము 56-57కు సంబంధించినది. ఇది దీపావళికి, పీర్ల పండుగకు ముడివేసినట్లున్నది వీరి వాదన. ఇంతకంటే మించిన అవకతవక మరేముంటుంది. శ్రీ లక్ష్మణ్ బాపూజీగారు చేసిన, చేస్తున్న, చేసే ప్రభుత్వ పెద్దలు, సభ్యులు ఎరుగకపోరు కన్నులుండి చూడజాలని యీ పెద్దలవలెనే జగమంతా వుండదుకదా? ఎవరికి ఏ పరిశ్రమతో నిరంతర సంబంధమున్నదో, ఎవరు ఏపరిశ్రమోన్నతికై నిరంతరము పరిశ్రమించుచుందురో అట్టివారికి యివ్వకూడదనేది అనుభవ సిద్ధమైనదట యిది ఎంత విపరీత ధోరణి? వీరింతవరకెన్ని ప్రభుత్వముల నడిపి యెలుగు పెట్టినారు? శ్రీ కొండా లక్ష్మణ్‌గారు కేవలము ఉపన్యాసములతో ప్రకటనలతోగాదు గడిపేది; వారు నిర్మాణాత్మక కార్యశూరులు. నిరంతర సక్రియ కార్య శీలాధురంధరులు మొదట సంఘములో మంచి చైతన్యము కలిగించి నూటికి 95 మంది పారిశ్రామికులను చేసేత సహకార సంఘములో చేర్పించి, కేంద్ర సంఘము నేర్పరచి, స్వయముగా సంఘమును నడిపే సర్వాధికారములు వహించి, నిరంతరము నిస్వార్థ, నిరాపేక్ష బుద్ధితో కృషి చేయుచున్న వారు. వారి యీసేవ తెలంగాణా ప్రాంతమందలి ప్రతి సోదరీ, సోదరుడెరుగును. కండ్లుండి చూడదలచుకుంటే. హృదయముండి తెలుసుకోదలచుకుంటే ఆంధ్ర సోదరులుకూడ తెలుసుకోగలరు" అని శ్రీ నరసయ్య పంతులు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

వలసదేశాలకు స్వాతంత్ర్యం

తీర్మానమునకు ప్రాముఖ్యమివ్వ సమితి ధర్మకర్తృత్వ సంఘ నిరాకరణ

న్యూయార్క్, జూన్ 4

ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం వలసరాజ్యాలకు, ప్రజలకు స్వాతంత్ర్యము నిచ్చాలని గత నవంబర్‌లో సర్వసభ్యసమావేశంచే ఓటు చేయబడిన తీర్మానమునకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వనిన్నినిరాకరించింది

ఈసంఘ 27వ సమావేశమునకు బర్మాప్రతినిధి యుథిన్‌మాంగ్ అధ్యక్షులుగ, అమెరికా ప్రతినిధి జోనాథన్ బింగ్‌హామ్ ఉపాధ్యక్షులుగను ఎన్నుకోబడినారు. రష్యా ప్రతిపాదించిన వలసతత్వ వ్యతిరేక తీర్మానమునకు ఆస్ట్రేలియా, బెల్జియం, కొలంబియా, చైనా, బ్రిటన్, నూతీల్యాండ్ అమెరికా వ్యతిరేకంగా ఓటువేశాయి. బర్మా, ఇండియా, బొలీవియా, పరాగ్వే, సంయుక్తఅరబ్, ఫ్రాన్స్ దేశాలు తాటస్థ్యం వహించాయి.

వలసతత్వ వ్యతిరేక తీర్మానమును సమితి ధర్మకర్తృత్వంక్రింద నున్న దేశాలకు, వలసప్రాంతాలకు వర్తింపజేయాలని సోవియట్ ప్రతినిధి ప్రకటించాడు.

కార్మిక సహకారసంస్థల సమాఖ్య సమావేశం

హైద్రాబాద్, జూన్ 4

హైద్రాబాద్ కార్మిక సహకార సంస్థల సమాఖ్యలో ముషీరాబాద్, కాచారం, లింగంపల్లి, బన్సీలాల్ పేట శాలీగూడా, భోయిగూడా, చిక్కడపల్లి ప్రాంతాలకు చెందిన కార్మిక సహకారసంస్థలకు పాలకవర్గంలో ప్రాతినిధ్యం వహించుటకై సభ్యులను ఎన్నుకొనుటకు గతనెల29న సమాఖ్య సమావేశంజరిగింది. లేబర్ కమీషనర్ శ్రీ ఇ. వి. రాంరెడ్డి అధ్యక్షతన సమాఖ్యపాలకవర్గంలో వుండే 14 మంది సభ్యులలో 7గురు అధికారప్రతినిధులు చేరివుంటారు. ఫీల్డు సొసైటీలకు చెందినసభ్యులు సమానసంఖ్యలో వుంటారు.

ఉప్పల్‌లో మరో చక్కెర డిపో యేర్పాటు

హైదరాబాదు, జూన్ 4

హైద్రాబాద్ జిల్లా ఉప్పల్‌లో మహిళల ఉపాధిపథకం క్రింద అదనముగా చక్కెరడిపో భారతసాంఘిక సేవాసంస్థచే తెరవబడినది. ఈడిపోలో కల్తీలేని చక్కెర వివిధ సైజులలో పొట్లాలుకట్టి అమ్మకానికి వుంచబడుతుందట.

ఈ డిపోలు వెలకొల్పటం ద్వారా చాలమందికి పనిచూపడం జరుగుచున్నదని, వీటికి అవసరమయ్యే చక్కెరను సరసమైన ధరకు సరఫరాచేసే బాధ్యతను నిజాంషుగర్ ఫ్యాక్టరీ స్వీకరించింది.

గుంటూరు డ్రెయినేజి పథకం

రు. 108 లక్షలు ఖర్చుకాగలదని

వెల్లడి

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూన్ 4

గుంటూరు నగర డ్రెయినేజి పథకాన్నిగూర్చి అది ప్రస్థితిలో ఉన్నదీ అన్న అంశాన్నిగూర్చి శ్రీ జి నరసింహస్వామి మునిసిపల్ కమీషనర్ అండ్ సెప్టిక్ ఆఫీసర్‌గారు పుర ప్రముఖుల సమావేశములో వివరించారు. ఈ సమావేశానికి, ఎ.సి. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు టి. ఎస్. పాలస్ అధ్యక్షత వహించారు.

ఈ స్కీము మొత్తము రు. 108 లక్షలు వ్యయమవుతుందనీ, దాన్ని రెండు దశలుగా అమలు జరుపుతారనీ, మొదటిదశకుగాను రు. 50.9 లక్షలు ఖర్చుకాగలదనీ ఇందుకై ప్రభుత్వమువద్ద మునిసిపాలిటీ రు. 20 లక్షలు డిపాజిట్టుగా ఉంచినదనీ, మిగతా రు. 31 లక్షలు ప్రభుత్వాన్ని అప్పుగా ఇమ్మని అడుగటము జరిగిందనీ, జనవారు దానికి సుముఖంగా లేరని కమీషనరుగారు తెలియజేశారు. ఈ సందర్భములోనే తాము ప్రభుత్వానికి ఒక మెమోరాండమునుగూడా సమర్పించినామని చెబుతూ ఆహూతుల సలహాలను కోరారు.

నగరములో పలువురు పెద్దలు సమావేశానికి వచ్చారు. ప్రథమంలో శ్రీ తెల్లాకుల జాలయ్య ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఎల్. ఐ. సి. వారిదగ్గర ఇతర రాష్ట్రాలవారనేకులు అప్పు తెచ్చుకొన్నారు; తెచ్చుకొంటున్నారు; కాని మనము ఇంతవరకు అలా తెచ్చుకోలేదు. వారిదగ్గర అప్పు తెచ్చుకొంటానికి ప్రభుత్వము మన కనుమతినిస్తే చాలు. అలా కానిపక్షములో ప్రభుత్వమే, గుంటూరు, తెనాలి, నెల్లూరు నగరాలకు కలిపి రు. 1 కోటిరూపాయలు అప్పు ప్రజల దగ్గరమంచిగాని, లేక ఎలాగయినాగాని అప్పు తీసికొని, దాన్ని మనకు అప్పుగా నివ్వాలి. ఈరెండు పద్ధతులలో ఏది అయినా మంచిదే.

అప్పు తెచ్చుకోవటమంటూవస్తే ప్రభుత్వముదగ్గర తెచ్చుకొనుటమే సుఖము. అంతేగాని వ్యక్తులదగ్గర తెచ్చుకొంటే చాలా ఇబ్బందులు, కష్టాలు ఉంటవి. కనుక ఏది అయిన పృటికి అప్పుతెచ్చుకొనుట మొక్కటే ప్రస్తుత కర్తవ్యం, అని అన్నారు.

మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు మాట్లాడుతూ, సాధ్యమయినంతవరకు అప్పు తెచ్చుకొనుచూడా చూడాలని అన్నారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వేంకటేశ్వర్లు మాట్లాడుతూ, స్థానికముగా గల ఎల్.ఐ.సి. కార్యాలయములో ఏడాదికి కోటి రూపాయలు వర్తక వ్యాపారాలు జరుగుచున్నవనీ, అందులో రు. 80 లక్షలు ప్రీమియములద్వారా ఈ కార్యాలయానికి జమకట్టబడుచున్నవనీ, కాని ఈ కార్యాలయమువారు ఈ నగర డ్రెయినేజి పథకానికి అప్పు లివ్వటం సమంజసముగా ఉంటుందనీ అన్నారు.

శ్రీమతి కనకమ్మాయల అంకమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వము దగ్గర నుంచి కొంత అయినా గ్రాంటు రూపములో తెచ్చుకొంటే మంచిదని అన్నారు.

జిల్లాపరిషదధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతము పని సాధించాలంటే, అప్పు తెచ్చుకోవటము తప్ప వేరు మార్గము లేదన్నారు.

శ్రీ జి. వి. పున్నయ్య శాస్త్రి మాట్లాడుతూ ఏదోవిధాన పని జరుపటము ప్రధానమనీ ఆపని స్పెషల్ ఆఫీసరు ఉండగానే జరగాలనీ అన్నారు.

అనంతరము వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

అక్కాన్నపల్లిలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

హైద్రాబాదు, జూన్ 4

జోగిపేట పంచాయతీ సమితికి చెందిన అక్కాన్నపల్లిలో గత నెల 29 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించబడ్డ గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని స్థానికసర్‌పంచ్ శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి శ్రీ నారాయణరెడ్డి(అభ్యుదయభావాలు కల రైతు) అధ్యక్షత వహించారు శిబిరంలో వ్యవసాయ, పశుసంవర్ధక వ్యవహారాలు, సహకారము, విద్య పంచాయతీలకు సంబంధించిన అంశాలపై వక్తలు ప్రసంగాలు చేశారు పశుపోషణ, వ్యవసాయ విషయాలకు సంబంధించిన అధునాతన పద్ధతులలో ప్రయోగ రూపంలో శిబిరంలో శిక్షణ పొందినవారికి వివరించబడింది.

గతనెల 31వ తేదీన శిబిరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన చర్చలందు తాడ్మానూరు గ్రామానికి చెందిన శ్రీ రామానుజాచారి పాల్గొన్నారు. తర్వాత సమాజాభివృద్ధి కార్యక్రమములపై బుర్రకథ యేర్పాటు చేయబడినది.

కబాడీ

అమృతసర్‌లో జరిగిన పదవ అఖిల భారత జాతీయ కబాడీ పోటీలలో మహారాష్ట్ర పురుషుల, స్త్రీల జట్లు విజయము గాంచినవి. పురుషుల లీగ్ పోటీలలో రైల్వే, పూర్వాంధ్ర రాష్ట్రజట్టు,పశ్చిమబెంగాల్ మరియూ మహారాష్ట్ర జట్లు అర్ధాంతిమ పోటీలకు అర్హత సంపాదించినవి. అంతిమ పోటీలో మహారాష్ట్ర జట్టు, రైల్వే జట్టును 17-6 పాయింట్లతో ఓడించింది. యీ రెండు జట్లు నిరుటి సంవత్సరము విజయలక్ష్మికి భాగస్వాములయినవి. స్త్రీల అంతిమ పోటీలో మహారాష్ట్ర జట్టు, కొల్హాపూర్‌ను 37-11 పాయింట్లతో ఓడించడం జరిగింది. యీ పోటీలలో మొత్తం పురుషుల జట్లు 15, స్త్రీల జట్లు ఎనిమిది పోటీ చేసినవి. భారత కబాడీ ఫెడరేషన్ తాత్కాలిక అధ్యక్షులయిన శ్రీ పి. వి. త్రిపాఠిన్ బహుమతులు యిచ్చారు.

బాస్కెట్-బాల్

తణుకులో జరిగిన శ్రీ నిడదవోలు వెంకట్రామయ్య స్మారక అఖిలభారత బాస్కెట్-బాల్ పోటీలలో రైల్వే రిక్రియేషన్ క్లబ్, నికింద్రాబాదు జట్టు విజయం గాంచింది. యీ పోటీలలో హైదరాబాదు, ఆంధ్రా, మద్రాసు, కోయంబత్తూరు నుండి ప్రముఖ జట్లు పాల్గొన్నవి. అర్ధాంతిమ పోటీలలో సెంట్రల్ రైల్వే నికింద్రాబాదు జట్టు, వై.యమ్.సి.ఏ హైదరాబాదునుఓడించగా వై.యమ్.సి.ఏ. నికింద్రాబాదుజట్టు, ఎమచూర్ ఎథ్లెట్స్ అసోసియేషన్, గుంటూరును ఓడించడం జరిగింది. అంతిమ పోటీలో సెంట్రల్ రైల్వేజట్టు, నికింద్రాబాదు వై.యమ్.సి.ఏను 57-38 పాయింట్లతో ఓడించింది సెంట్రల్ రైల్వేజట్టులో భారత ఆటగాడయిన శ్రీ గోవర్ధన్ 30 పాయింట్లు సాధించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. మాంబళమ్ యూత్స్, మద్రాసు జట్టులో ప్రతిభ చూపిన శ్రీ ఈశ్వరన్‌కు శ్రీ ఆర్. వి. సత్యనారాయణ ప్రత్యేక పతకం బహూకరించారు.

కోయంబత్తూర్‌లో జరిగిన అఖిల భారత బాస్కెట్-బాల్ పోటీల అంతిమ పోటీలో ఇండియన్ జింఖానా, బొంబాయి, సెంట్రల్ రైల్వే రిక్రియేషన్ క్లబ్, నికింద్రాబాదును 60-52 పాయింట్లతో ఓడించి నచ్చముత్తు గౌండర్ కప్‌ను గెలుచుకొన్నది. నికింద్రాబాదు జట్టులో శ్రీయుతులు శ్యామ్‌లక్, విలియమ్‌లక్ వేసిన బంతులు గురి తప్పిపోవడమే ఓటమికి కారణం. బొంబాయి జట్టులో శ్రీ సి.యస్. శర్మ విజృంభించి ఆడి, తమ జట్టు విజయానికి కారకులయినారు.

హాకీ

భోపాల్‌లో జరిగిన 15వ అఖిల భారత స్త్రీల జాతీయ హాకీపోటీలలో యీ సంవత్సరం కూడా మైసూరు జట్టు ఎదురులేని గాంచింది. అంతిమ పోటీలో మైసూరుజట్టు, మద్రాసును 3-1 గోలులతో ఓడించింది.

వాలీబాల్

మధ్యప్రదేశ్‌లో జరిగిన ఎస్.ఎల్. పాలిత్ స్మారక వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టువిజయం గాంచింది. యీ పోటీలలో విజయం చేజట్టడం పోలీస్ జట్టుకు వరుసగా మూడవసారి. అంతిమపోటీలోపంజాబ్ పోలీసు జట్టును ఓడించడం జరిగింది. ఆంధ్రాపోలీస్ జట్టు హైద్రాబాదులో శ్రీయుతులు యస్. యమ్. భాస్కర్ (నాయకులు), ఖలీద్, టి. గోపాల్, అసాద్, ముత్తన్న, యానీమ్ రైత్, హసన్ అలి, హాఫీజ్ మరియూ అజీజ్ పాల్గొన్నారు.

ఫుట్-బాల్

ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆటగాడు మరియూ భారత ఒలింపిక్ ఫుట్-బాల్ ఆటగాడయిన శ్రీ అజీజ్ ఫుట్-బాల్ రంగంనుంచి విరమిస్తున్నట్లు తెలియచేశారు. వీరు 1952, 56 సంవత్సరములు భారత జట్టులో ప్రపంచ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు వారు విరమించడము భారత ఫుట్-బాల్ రంగంలో తీరని లోటు. వీరు ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టుకు మాత్రం ఆడగలరని తెలిసినది.

బెంగుళూరులో జరుగనున్న సెంటాంగ్యులర్ ఫుట్-బాల్ పోటీల్లో పాల్గొననున్న ఆంధ్ర ప్రదేశ్ ఫుట్-బాల్ జట్టుకు ఒలింపియన్ అల్బికర్ నాయకత్వం వహించనున్నారు. ఈ జట్టులో శ్రీయుతులుయూసఫ్ ఖాన్, సలీమ్, అసాద్,నయీమ్, అనంతరెడ్డి, అఫ్‌జల్, పాలే (జూనియర్), ఘౌస్, అబ్దుల్లా, ఎడ్వర్డు, జఫార్, హకీమ్, విఠల్ రావ్, సత్యనారాయణ మరియూ బక్రీ పాల్గొననున్నారు

హైదరాబాదు ఫతేమైదానములో జరుగుచున్న శ్రీ శివకుమార్‌లాల్ ఫుట్-బాల్ అంతిమ పోటీలో ఇ.యమ్ ఇ. సెంటర్ టి మల్ గిరి మరియూ ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ జట్టు పోటీ చేయగా 1-1 గోలులతో "డ్రా"గా ముగిసింది [ఏకా]

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్

(హైద్రాబాద్ (ఆం-ప్ర)లో స్థాపిత మైనది)

రిజిష్టర్డు ఆఫీసు: సనత్‌నగర్, హైద్రాబాద్ (ఆం-ప్ర)

తేది: 25-5 1961

ప్రకటన

దిగువ తీర్మానములను మార్చుటేని లేక యథాప్రకారము ఆమోదించుటకు అవసరమనిపించే యెడల పరిశీలించుటకు హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశము కంపెనీ రిజిష్టర్డు కార్యాలయము, సనత్‌నగర్, హైద్రాబాద్- 18 నందు 26-6-1961 సోమవారము సా॥ 4-30 గం॥ జరుపబడునని ఇందు మూలమున తెలుపనైనది.

సాధారణ తీర్మానములు

(1) కంపెనీయొక్క చెల్లించబడిన మూలధనము మొత్తము మరియు దాని ఫ్రీ రిజర్వులు, యీ ఫ్రీ రిజర్వులు ఏ విధమైన ప్రత్యేకముగా చేర్చబడి యుండనట్టివి. యీ మొత్తమునకు మించి కంపెనీచే ఇంతకు ముందే తీసిన అప్పులు (వ్యాపారపు మామూలు పద్ధతిలో కంపెనీ బ్యాంకర్లనుండి పొందిన తాత్కాలిక అప్పులనుండి కొంత) కలుపుకొని చేయబోవు అప్పులవల్ల కంపెనీ అవసరములో కొరకు మొత్తము తక్కువ నిల్వయున్నదిగా అప్పుడప్పుడు రు. 2 కోట్ల మొత్తము వరకు అప్పు తీసుకొనుటకు డైరెక్టర్ల బోర్డుకు ఇందు మూలముగా అధికార మివ్వబడినదని తీర్మానించనైనది.

(2) 1956 కంపెనీల చట్టపు నిబంధనల ననుసరించి గడచిన 3 ఆర్థిక సంవత్సరములలో ఎక్కువగా గడచి పోయినట్టి దానిలో నిర్ణయింపబడిన పరిశీకారము ఏ సంవత్సరములోనైన రు. 25,000/- లేక కంపెనీ యొక్క సరాసరి మొత్తము ఆదాయములో 5 శాతం గలట్టి మొత్తములకు ఏ సంవత్సరములోనైన రు. 50,000/- వరకుగల మొత్తములను అప్పుడప్పుడు కంపెనీ వ్యాపారమునకు నేరుగా సంబంధించనట్టి లేక దానిలోని ఉద్యోగుల సంక్షేమమునకు ఆటంకము గాకుండా ఏ సంస్థకైన విరాళము లేక చందా లేక ప్రజాహితావసరములు జాతీయత, ధర్మము, దాతృత్వము మున్నగు వాటి ఫండ్ యిచ్చుటకు డైరెక్టర్ల బోర్డుకు అధికారము గలదని ఇందుమూలమున తీర్మానించనైనది.

(3) మార్కెట్ రేట్లు లేక ఇతరమైన సరసమైనట్టి వాటికంటె కంపెనీకి అనుకూలముగా వున్నట్టి రేట్లకు కంపెనీచే ఏర్పాటు చేయబడిన ధరలు లేక ఛార్జిచేయబడిన మొత్తము లేక కంపెనీచే అంగీకరింపబడిన పరిశీకారము కంట్రాక్టు పొందియున్న లేక పొందనున్నట్టి ఫరం లేక బాడీ లేక సంస్థ అమ్మకమునకు, కొనుగోలుకు, నష్టపు లేక వివరించబడినట్టి వాటికి ఏ గుడ్స్, సర్వీస్, ఫ్రయిట్, రిసీట్లు ఇతర సర్వీసుల విషయములో ఏజంటుగా లేక సెక్రెటరీ లేక ఏ సంస్థ బాడీ, కార్పొరేట్ యొక్క అమ్మకపు లేక కొనుగోలు ఏజంటుగా వున్నట్టి వారి ద్వారా సంపాదించబడిన ఏ విధమైన కమీషన్ లేక ప్రతిఫలము పొందుటకు మేనేజింగ్ ఏజంట్లు లేక వారి అసోసియేట్లకు అధికారము గలదని ఇందుమూలమున తీర్మానించనైనది.

ప్రత్యేక తీర్మానములు

(4) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్‌యొక్క 110(2) ఆర్టికల్ దిగువ ప్రకారము సవరించ బడినదని తీర్మానించనైనది:-

కంపెనీ డైరెక్టర్ల బోర్డులో ఇద్దరికంటె యెక్కువ డైరెక్టర్ల నియమించుటకు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లకు అర్హతలేదు. మరియు కంపెనీ వీరి బదులు మరే యితర వ్యక్తి లేక వ్యక్తుల నియమించవచ్చును. పైన చెప్పబడిన డైరెక్టర్లు ఏవిధమైన యోగ్యత వాటాలు గలిగియుండ నవసరము లేదు మరియు వీరు మామూలుప్రకారము రిటైరవనవసరములేదు.

(5) అవసర మనిపించినప్పుడు మిషనరీ, స్టోర్స్, ఇతర వస్తువులపై 1956 కంపెనీల చట్టముయొక్క నిబంధనల ప్రకారము అదే మేనేజిమెంటు క్రింద వున్నట్టి హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్ నుండి అప్పు పొందుటకు లేక యిచ్చుటకు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లు లేక డైరెక్టర్లకు అధికారముగలదని ఇందుమూలమున తీర్మానించనైనది.

(6) ఖాన్‌బహదూర్ అల్లాఉద్దీన్ అండ్ సన్స్ వారికి సంబంధించిన నివాసపు గృహముల కిరాయకు తీసుకొనుటకుగాను వారితో కంట్రాక్టులు లేక అగ్రిమెంట్లు చేసుకొనుటకు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లు లేక డైరెక్టర్లకు అధికారముగలదని ఇందుమూలమున తీర్మానించనైనది.

(7) 1956 కంపెనీల చట్ట నిబంధనలనుబట్టి నిశ్చయించిన ప్రకారము ప్రతి ఆర్థిక సంవత్సరములో కంపెనీయొక్క మొత్తము లాభములో డైరెక్టర్లచే నిర్ణయింపబడిన తాత్కాలికముగా 1 శాతం కమిషన్ కేంద్ర ప్రభుత్వామోదమునుబట్టి అట్టి పైకమును డైరెక్టర్లచే తగినదని తలచినపుడు తాత్కాలికముగా అదే పద్ధతిలో అట్టి డైరెక్టర్లకు పంచిపెట్ట బడునని తీర్మానించనైనది.

బోర్డు అనుమతిన

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లి, తరపున

ఆర్. ఎన్. జలాన్,

కార్యదర్శి.

కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును లేదా తన తరపున ప్రాక్సీని నియమించుకో వచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరములేదు.

నోటు:- కంపెనీల చట్టపు 173 సెక్షన్ ననుసరించి అనుబంధించి కోరబడినట్టి వివరణాత్మకమైన జాబితాతో పూర్తి వివరములు గల నోటీసు కంపెనీలో రిజిష్టరైవున్న వాటాదార్ల అడ్రసులకు ప్రత్యేకముగా పంపబడియున్నది.

కాంగోలోని భారతీయ సైనికులు

సంతోషంగా ఉన్నారని శ్రీ యూనస్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 4

కాంగోలోని భారతీయ సైనికుల పట్ల తన సంతృప్తిని వెల్లడిస్తూ వారు చాలా సంతోషంగా యున్నారని నిన్న యిచటినుండి వెళ్ళేవారు బయలుదేరుతూ విమానాశ్రయంలో రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ విలేఖరులకు చెప్పారు.

ఇచటినుండి బయలుదేరుటకు ముందు శ్రీ మీనన్ కాంగో, సమితి ప్రధాన కార్యాలయాన్ని దర్శించి వచ్చిన రక్షణ మంత్రిత్వ సహాయ కార్యదర్శి శ్రీ హెచ్. సి. సరిన్‌ను, సైనిక సిబ్బంది డిప్యూటి చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ వాడాలియాను కలిశారు. ఈ ఇద్దరు అధికారులు మంత్రికి తమ దర్శన విశేషాలను వివరించారట.

ఇంతవరకందిన నివేదికలను బట్టి మన సైనికులు సంతోషంగామున్నారని మంత్రి చెప్పారు. కాంగో మండి భారత సేన ఉపసంహారణను గూర్చి వారేమీ చెప్పలేదు. కాని సాధారణ విధానము అవలంబించబడుతుందన్నారు. భారత సైన్యావసరము సమితికి యున్నంతవరకు, లేక ప్రస్తుత ముస్సు దళము స్థానే మరొకటి అంపు వరకు అచటే యుంటుందని ఆయన తెల్పారు.

సమితి ప్రతినిధివర

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

దిగువ పేర్కొనబడిన పనిని అంగీకరించినప్పటినుండి 6 మాసముల లోపు పూర్తి చేయబడుటకు 28-6-1961 మధ్యాహ్నం 13-00 గం॥ లోపు అందునట్లు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడుచున్నవి.

	అంచనా ఖరీదు	చెల్లించవలసిన డిపాజిట్
సికింద్రాబాద్ బ్రాడ్ గేజ్ ప్లాట్ ఫారం పైన కవర్ ఏర్పాటు.	రు. 70,000/-	రు. 1,750/-

ఇతర వివరములు టెండరు ఫారములు ప్రతిదానికి రు॥ 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

14 వ సంయుక్త వారము!
ప్రసాద్ ప్రొడక్షన్స్:
ససురాల్
రాయల్ - హైదరాబాద్ ఆటలు 3-00, 6-15, 9-30
ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30
6 వ వారం: రమేష్ నిజామాబాద్. 5 వ వారం: రీగల్ లాతూర్.
2 వవారం! చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి వాంకిడి.
—ప్రకాష్ పిక్చర్స్ విడుదల. (Trupix)

9వ సంయుక్త వారం!
డి. బి. ఎస్
పెండ్లి పిలుపు
శా॥ ఎన్.టి రామారావు. దేవిక, గిరిజ. రేలంగి, సి ఎస్ ఆర్.
సెలెక్టు జగత్ బొల్లారం. సైదాబాద్. 2 30,6-0,9-30. 6-00,9-30
వెంకటలక్ష్మి- వరంగల్ —పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
సతీసులోచన
(ఇంద్రజిత్)
అంజలీదేవి, ఎన్.టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి. చలం
సాగర్ అలంకార్ హైదరాబాద్. 3 ఆటలు: 6-0, 9-30. సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-30.
మరియు రామా- వరంగల్. —ఎకళు విడుదల.

మూడవ వారము
నేటి నుండి 8-6-61 వరకు
సా॥ 2-00 గం॥
ప్రత్యేక మ్యాటినీ
తెమినీ పిక్చర్స్:
బాలనాగమ్మ
కొత్త ప్రింట్ (తెలుగు)
శా: పుష్పవల్లి, కాంచనమాల, సుబ్బారావు.
కమల్ టాకీస్ చాదర్‌ఘాట్.

అపూర్వమైన 6 వ సంయుక్త వారం!
ఫిల్మ్ యన్స్:
ఆస్కాపంచి
సంగీతం: శంకర్ జైకిషన్.
శా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల. రాజ్ మెహర, నజీర్ హుస్సేన్, లీలాచిట్నీస్, సుందర్, షా మిందర్ (నూతనస్టార్).
అశోక్ లిబర్టి మనోహర్ హైదరాబాద్. బషీర్‌బాగ్. సికింద్రాబాద్.
నేడుటి ఆటలు: 6-00 మరియు 9-30 గం॥ ఆటలసమయములలో హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

12 వ సంయుక్త వారం!
జెమినీ వారి
ఘుంఘట్
(హిందీ)
శా: మీనాక్షి, అపాపరేజీ, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.
బసంత్ - హైదరాబాద్ (కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)
(Bahar) ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి
శా పిక్చర్స్ వారి:
ఋష్యశృంగ

శా: లోకనులోచన, హరనాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య, కాంతారావు, సరిత, కె వి. ఎస్ శర్మ, పేకేటి, గిరిజ. మాలతి.
నృత్యం: మకరందల. సంగీతం: టి. వి. రాజు. సంభాషణలు: సముద్రాల (జూనియర్)
ప్రభాత్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్.
ఆటలు: 2-30. 6-00 మరియు 9-30.
కదురి మార్పు. లక్ష్మి- వరంగల్.
—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

కడపజిల్లాలో గ్రంథాలయాధికారుల గోష్ఠి

కడప, జూన్ 4

కడప జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆధ్వర్యమున గ్రంథాలయాధికారుల గోష్ఠి మే 21 నుండి 23 వరకు కేంద్ర గ్రంథాలయమున నిర్వహింపబడినది. జిల్లాలోని గ్రంథాలయముల అధికారులు నెల్లూరు, అనంతపురం జిల్లాల కేంద్ర గ్రంథాలయాల కార్యదర్శులు రాయలసీమ ప్రాంతమందలి వివిధ శాఖా గ్రంథాలయాధికారులు సమావేశమున పాల్గొనిరి. కడపజిల్లా కేంద్ర గ్రంథాలయాధికారి శ్రీ జి. వెంకటసుబయ్య వివిధ ప్రాంతములనుండివిచ్చేసిన ప్రతినిధులకు, ముఖ్యఅతిథికి స్వాగతమిస్తూ యిట్టి గోష్ఠిని నిర్వహించడం ఆంధ్రప్రాంతమున యిదే ప్రథమ పర్యాయమని తెలిపిరి.

గ్రంథాలయ గోష్ఠిని ఆరంభిస్తూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారి శ్రీ వి. సత్యనారాయణ పట్నాయక్ కడపజిల్లా గ్రంథాలయ అధికారవర్గంవారికృషిని విశేషించి జిల్లా గ్రంథాలయాధ్యక్షులు శ్రీ ఆర్. రంగనాథంను అభినందించారు.

గ్రంథాలయోద్యమమున నవశకమారంభమగు తరుణమున ఇట్టి గోష్ఠులను యేర్పాటుచేయుట అత్యంత ఉపయోగకరమని ఆయన అన్నారు. ప్రభుత్వము స్వయముగా రాష్ట్రస్థాయిని ఇట్టిగోష్ఠులను యేర్పరచుట అవసరమనియు నుడివిరి.

గ్రంథాలయములకు తగిన వసతి వస్తు పౌకర్యము లేకుండుటవలన అవి యెక్కువమంది పాఠకులను ఆకర్షించుకున్నవని అన్నారు. వివిధ అభిరుచులుగల పాఠకులకు తగిన పుస్తకములను అందజేయుచు పాఠకులు పుస్తకముల మధ్య సన్నిహిత సంబంధముల నేర్పరచుట అవసరమన్నారు. గ్రంథాలయాధికారులకు ప్రోత్సాహకరమయిన వేతనములను నిర్ణయించడం అవసరమంటూ లోకల్ లైబ్రరీ అథారిటీ యాజమాన్యమున పనిచేయు గ్రంథాలయాధికారులకు కళాశాలలందు విశ్వవిద్యాలయమందు పనిచేయు గ్రంథాలయాధికారులతో సమమగు వేతనము లివ్వవలసిందిగా సూచించారు. శ్రీ పట్నాయిక్ తమ అమెరికాదేశ పర్యటనానుభవాలను వివరిస్తూ అచ్చట గ్రంథాలయములు నిర్వహింపబడు తీరుతెన్నులను తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది పుస్తకముల నష్టమును నివారించుటకు తీసుకొన్న జాగ్రత్తలు అధికారులకు సంతృప్తికరమని తోచినప్పుడు నష్టం బాధ్యతను సిబ్బందిపై వేయరాదని పేర్కొన్నారు.

సమావేశమునకు విచ్చేసిన ప్రతినిధులు మూడు శాఖలుగా యేర్పడి, వివిధ విషయములను కూలంకషముగ చర్చించి క్రింది సూచనలను చేశారు:

1. గ్రంథాలయోద్యమ ప్రచారం అవసరమని అందుకు అనుగుణముగా పల్లెశాఖ గ్రంథాలయమున తరుచు ఉపన్యాసములు, పుస్తక ప్రదర్శనములు జరుపవలెనని అందుకుగాను ప్రతి శాఖా గ్రంథాలయమునకు ప్రతి సంవత్సరము ముప్పది రూపాయలనయినా మంజూరు చేయుట.

2. జిల్లాలస్థాయిలోను విశ్వవిద్యాలయ ప్రాంత స్థాయిలోను, రాష్ట్రస్థాయిలోను కనీసం సంవత్సరమున కొకమారు గోష్ఠులు సమావేశములను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘము వారు ప్రభుత్వము జరుపుట ఎంతైనా అవసరము అని సూచించిరి.

3. చర్చాగోష్ఠులు, సారస్వత సమావేశాలు, నృత్యనాటిక, సంగీత ప్రదర్శనలు వివిధ గ్రంథాలయముల యందు జరుపుట అవసరము. నాటక ప్రదర్శనమునకు వందరూపాయలును. పిల్లల నాటక ప్రదర్శనమునకు ఏబది రూపాయలకు తక్కువ కాకుండా మంజూరు చేయవలెను.

4. పిల్లల కార్యక్రమములపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లల సృజనాత్మక శక్తికి దోహదమిస్తూ చిత్రకళ ప్రదర్శనము యేర్పాటు చేయుచు, కళాశాలసమునకు కావలసిన చిన్న పరికరములను అందజేయుట. ప్రతిభావంతులయినపిల్లలకు బహుమతులనిచ్చి ప్రోత్సహించుట. ప్రతి బాలలగ్రంథాలయమునందు రేడియో ఉంచవలయును.

5. స్థానికముగానున్న ఔత్సాహిక కళాకారుల చిత్రములను సేకరించి. వాటిని జిల్లాలలోని వివిధ కేంద్రములలో ప్రదర్శించి తగుప్రోత్సాహము యిచ్చుట.

6. గ్రంథాలయములకు గృహవసతి, పరికరములు మొదలగు సౌకర్యములను సమకూర్చుటకు గ్రంథాలయాధిమానులు ఐచ్ఛికముగ తోడ్పడుట, గృహవసతి ఇతర పరికరములను సేకరించుటలో ప్రత్యేక కృషి సల్పిన గ్రంథాలయోద్యోగులకృషినిగుర్తించి వారికి ఆదనపు యింక్రిమెంట్లుఇచ్చుట

7. మహిళలకు ధరావతు మొత్తమును 5 రూపాయలనుండి 2 రూపాయలకు తగ్గించుచు ప్రతియింటికి పుస్తకములను అందజేయు యేర్పాట్లు చేయవలెను.

8. వందమంది సభ్యులు తలా ఒక రూపాయి ధరావతు చెల్లించి కోరినప్పుడే అగ్రామమున పుస్తకబట్వాడా కేంద్రమును నెలకొల్పవచ్చును.

9. ప్రతిజిల్లా కేంద్ర గ్రంథాలయమునందును పుస్తకములను అరువుగా యిచ్చుశాఖ, గ్రంథావలోకన శాఖ, పత్రికా విభాగము, పిల్లల విభాగము. సాంకేతిక, విస్తరణ శాఖలను విధిగా యేర్పాటుచేయవలెను. అదేవిధముగ శాఖ గ్రంథాలయములలోపుస్తకముల అరువుయిచ్చు శాఖ, పుస్తకావలోకన శాఖ, పత్రికావిభాగము, పిల్లలవిభాగము ఏర్పాటుచేయవలెను. ఈకార్యక్రమ నిర్వహణకు జిల్లాకేంద్రగ్రంథాలయమున, ఇద్దరు సహాయ గ్రంథాలయాధికారులు, ఇద్దరు అటెండర్‌లు యిద్దరు బంట్రోతులను నియమింపవలెను. శాఖ గ్రంథాలయమున ఒక గ్రంథాలయాధికారి, ఒక అటెండరు, ఒక బంట్రోతును నియమింపవలెను.

10. గ్రంథాలయోద్యోగు లందరికీ ప్రభుత్వోద్యోగులకు కల్పించిన ఉచిత విద్య, వైద్య సౌకర్యములు, క్రీడా వినోదములనేర్పాటుచేయుట, ప్రైవేటుగా విశ్వ విద్యాలయ పరీక్షలకు గ్రంథాలయ పరీక్షలకు హాజరగుటకు వీలు కల్పింపవలెను.

ఈ గోష్ఠియందు యితర పాంతిక విషయములు గూడ చర్చించబడెను.

హెచ్. ఎస్. సి పరీక్షలో ప్రపథముడుగా నెగ్గినదివాకర్ల రామమోహన్ రావు. ఈ విద్యార్థి నల్లకుంట వివేకానంద ఉన్నత పాఠశాల (ఏ డెడ్) నుండి పరీక్షకు హాజరైనాడు.

త్వరలో షోంబే విముక్తి సంభవమట

ఎలిజబెత్‌విల్లి, జూన్ 4

ప్రస్తుతం కాంగో కేంద్ర ప్రభుత్వ నిర్బంధంలో నున్న కటాంగా ప్రెసిడెంటు మొయిస్ షోంబేను త్వరలో విడుదలచేయవచ్చునని మొన్నయిచట తెలిసింది. లియోపోల్డు విల్లిలోని కాంగో కేంద్ర ప్రభుత్వానికి చెందిన కొందరు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకున్నందున కటాంగా సంబంధాలు వెలకొల్పుకొనుటకు సుముఖులుగా నున్నారట.

షోంబేను విడుదల చేయుటకు కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టవచ్చునని ఇచట భావించబడుచున్నది. ధనిక రాష్ట్రమయిన కటాంగా నుండి ఆర్థిక సహాయాన్ని కేంద్రప్రభుత్వానికి అందజేయుట, వచ్చే పార్లమెంటు సమావేశములో కటాంగా పాల్గొనుట అట్టిషరతులలో ముఖ్యమైన వట.

గోవధ నిషేధానికై నిరశన దీక్షా ఉద్యమం

హైదరాబాదు, జూన్ 4

గోవధ నిషేధానికి ప్రభుత్వము త్వరలో శాసనము చేసేలా చేయుటకై అఖండ నిరశన దీక్షను ప్రారంభించాలన్న నిర్ణయాన్ని పురస్కరించుకొని ఇప్పటి వరకు 17 మంది నిరశన దీక్ష బూనారు. పరాశర శర్మ మహారాజ్ నిరశనలో ఈ నిరశన దీక్షా ఉద్యమము కొనసాగింపబడుతున్నది

రెడ్‌క్రాస్ మాజీ కార్యదర్శి మృతి

పూనా, జూన్ 4

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ. బి. ఆర్. పూరి నిన్న ఉదయం హృద్రోగం వల్ల మరణించారు. ఇచటికి సమీపాన ఖడక్ పాస్లాలో పరేడ్‌ను వీక్షిస్తూ వీరు గుండె జబ్బుకు గురయ్యారు.

పిల్లల క్లబ్బులు

ఏ దేశము భవిష్యత్తు అయినా ఆ దేశం భావిపౌరులపై ఆధారపడి ఉంటుంది. ఈసంగతి అందరికీ తెలుసు. అయితే మరి లెక్కకు అందని విపరీతమైన సామర్థ్యాలను ప్రదర్శించగల యువకులు చాలా మంది అవకాశాలు లేక, సక్రమ మార్గాన నడిపించే వారు లేక తెలుగులోకి రాకపోవడం ఎందుకని జరుగుతోంది? బ్రిటన్‌లో పిల్లలకు అవకాశాలు కలిపించేసాధనాలలో క్లబ్‌లు ప్రధానమైనవి.

కయితే క్లబ్‌లు అంటే ఏమిటి? పిల్లలు ఆగమ్మ కాకుల్లే వీధులలో పని తిరగకుండా ఆటపాటలూ, వినోద కాలక్షేపాలూ ఏర్పాటుచేసే కేంద్రాలు మాత్రమే కాదు క్లబ్‌లంటే మంచి పౌరుడుగా తన బాధ్యతలన్నింటినీ సక్రమంగా నెరవేర్చే శిక్షణ ఇవ్వడమేలక్ష్యము. ఆలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకునే ఆటపాటలనూ. వినోద కాలాక్షేపాలనూ ఏర్పాటు చేస్తున్నారు.

బ్రిటన్‌లో మొదటి క్లబ్‌లు 1860 తరువాత సంవత్సరాలలో ఏర్పడినవి. ఆరోజులలో నగరాల మురికి వాడల స్థితిచాలా అధ్వానంగా ఉండేది. ఆకలి బాధతో అలమటించే దిక్కూ దివాణములేని పిల్లలు గుంపులు గుంపులుగా ఇరుగుపొరుగు ప్రాంతాలలో తిరుగుతుండేవారు. వారి వలన రాబోయే పరిణామాలను ఊహించగలిగినవారు మామూలుపిల్లలు అనుభవించే సంతోషసుఖాలలో కొన్నింటినయినా వారికి కలుగజేసి స్నేహభావము అలవరిచేందుకు పిల్లల క్లబ్బులను ఏర్పాటు చేశారు.

2000 క్లబ్బులు: 1900 నాటికి చాలా పెద్దనగరాలు క్లబ్బుల సమాఖ్యలను ఏర్పాటుచేసి వేసని శిబిరాలూ, ఆటలపోటీలవంటి వాటిని నిర్వహించగలిగినవి, అవసరమయిన వైద్య సహాయము చేయించగలిగినవి. 1928 లో పిల్లలక్లబ్బుల జాతీయ సంఘము యేర్పడి ప్రభుత్వ సహాయమూ, రాజకుటుంబమునుంచి సహాయమూ పొందగలిగినది.

ఈ సంఘములో ఇప్పుడు 2000 క్లబ్బులకు సభ్యత్వము ఉన్నది. 50 కౌంటీ సంఘాలకు సభ్యత్వమున్నది. కార్యవిధానాన్ని నిర్ణయించే ప్రధాన సభ్యులమండలి కలదు. ఆటపాటలూ, మతమువంటి కార్యక్రమాలకు ప్రత్యేక సంఘాలున్నవి. సంఘము దైనందిన వ్యవహారాలను కార్యవర్గము జరిగిస్తుంది.

పౌరసత్వ శిక్షణ క్లబ్బులో సభ్యత్వము ప్రధానాశయము. పిల్లలు నాయకులుగా తయారు కావాలంటే శిక్షణ అవసరము. ఆ శిక్షణ ఫలితముగానే పిల్లలు ఐచ్ఛికంగా కట్టుబాట్లను, క్రమశిక్షణను రూపొందించుకొనగలగాలి.

శీలమంటే నిబంధనలుకాదు: నియమ నిబంధనలు ఎంతతక్కువగా ఉంటే అంతబాగా పనిచేస్తుంది క్లబ్బు. రెండే రెండు నిబంధనలుంటే చాలు-చందా చెల్లించడం, అందరికీ హాయిగాఉండే స్థలంగా క్లబ్బును రూపొందించడం. సభ్యులు రూపొందించి,పాటించుతున్న సంప్రదాయములే నిబంధనలకు ప్రాతిపదిక. యేవో కొన్ని నియమనిబంధనలను రూపొందించి వాటినిపాటించి తీరాలని బలవంతం చేసినంత మాత్రాన మంచి నడవడి అలవడదు. సభ్యులగుణగణాలనుబట్టే క్లబ్బు మంచి చెడులు ఉంటవి.

కొత్తగా ఏర్పాటయిన క్లబ్బుసభ్యులలో కూడా నాయకులుగా వ్యవహరించదగిన మంచిగుణములుకల వారిని త్వరలోనే కనిపెట్టవచ్చు. ఆ గుణములను క్లబ్బుకు వినియోగపడేట్టు క్లబ్ నాయకుడు కృషిచేయనలసి ఉంటుంది. నిర్వర్తించవలసిన విధులను మొదట నిర్ధరించి తరువాత బాధ్యతలను ఒప్పజెప్పాలి.

పిల్లల సానుభూతి ఉండాలి క్లబ్బు నాయకునకు. ఉద్యమం లక్ష్యమును స్పష్టముగా అవగాహన చేసుకోవాలి. కొంతమందిపిల్లల కేంద్రంగా కాక, ప్రతిసభ్యుని శీలమునూ పెంపొందించగల కేంద్రముగా తన క్లబ్బును నిర్వహించ గలగాలి. బాల్యములో తన అభిమానుల ప్రబోధములను అనుసరించి, స్వయముగా మంచి చెడులను తర్కించి తను ఇంతవాడయిన పంగతిని విస్మరించరాదు. శుష్కప్రియాలను నమ్మరాదు.

నాయకులను తయారు చేయడం పిల్లల క్లబ్బుల జాతీయసంఘం చేసే ముఖ్యమయిన పని. అందుకు ఆస్లోలోని నాక్‌కోర్టులో ఒక కేంద్రాన్ని నిర్వహించుతున్నది. క్లబ్బులన్నింటిలో సంవత్సరము శిక్షణ యిస్తారు.

— క్రిస్టఫర్ ఛటర్‌వే

ఆకాశవాణి

హైదరాబాదు-ఏ

మంగళవారం, జూన్ 6

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఆర్ జి హోనావర్ : దిల్రుబా, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30కార్మికుల కార్యక్రమం, 1-00 ఆర్.జి. హోనావర్:దిల్రుబా, 1-15 సుగమ్ సంగీత్, 1-30 వాద్య గోష్ఠి : నిలయ విద్వాంసులు. 1-50 తె-వా, 2-00 ఆర్. జి హోనావర్: దిల్రుబా, 2-10 ఉ-వా, 2-20 ఆర్. జి. హోనావర్ : దిల్రుబా, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని (విజయవాడ నుండి రిలే), 6-30 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 సుగమ్ సంగీత్, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 హిందీలో ప్రసిద్ధ వక్త్రశాల్ : బాలముకుంద్ గుప్తా ప్రసంగము (హిందీ), 8-00 రవీంద్రుని ఆంధ్ర పర్యటన-గోష్ఠి. 8-45 రవీంద్ర సంగీతము, 9-00 అం-వా, 9-15 ఉ. వా, 9-30 రవీంద్రుని నృత్య నాటిక "శ్యామా" (ఢిల్లీ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ(6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-00 ఎస్. ఎస్. సి తిరుమలాచార్యులు : గోటువాద్యం, 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 7-45 వయొలిన్ : విజయవిద్వాంసుడు. 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఎస్. ఎస్. సి తిరుమలాచార్యులు : గోటువాద్యం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు. 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మందరంపల్లి సూర్యనారాయణమూర్తి : క్లారినెట్. 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం, 1-30 ఎం. అన్నపూర్ణ జి. వైదేహి వి. వసంత,1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని. 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-45 బొమ్మరిల్లు పాటలు. 8-00 సుందరంపల్లి సూర్యనారాయణమూర్తి:క్లారినెట్. 8-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 9-00 అం-వా, 9.15 శాస్త్రీయ సంగీతము. 9-30టాగూర్ నృత్య నాటిక "శ్యామా" (ఢిల్లీ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

9 లక్షలమంది పిల్లలకు జాతీయ క్రమశిక్షణ పథకం వర్తింపు

కేంద్ర శిక్షణ సంస్థలో 600మంది అధ్యాపకులకు శిక్షణపూర్తి

న్యూఢిల్లి, జూన్ 4

జాతీయ క్రమశిక్షణా పథకం నిర్వహణకు అధ్యాపకులను తర్ఫీదు చేసే నిమిత్తం కేంద్ర విద్యామంత్రిత్వశాఖ సరిస్కాలో నెలకొల్పిన కేంద్ర శిక్షణ సంస్థ నుంచి మే 31 వ తేదీన 600 మంది అధ్యాపకులతో కూడిన మొదటిబట్టు ఉత్తీర్ణులైనారు 8 రాష్ట్రాలకు చెందిన యీ అధ్యాపకులు జాతీయ క్రమశిక్షణా పథకానికి సంబంధించిన వివిధాంశాలలో 8 నెలల పాటు తర్ఫీదు పొందారు వీరిని ఇక వారి వారి రాష్ట్రాలలో ఉద్యోగాల్లో నియమిస్తారు. 9, 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన 8 లక్షలమంది బాలబాలికలకు వీరు శిక్షణ ఇస్తారు వీరితో కలుపుకుని యీ పథకం క్రింద శిక్షణ పొందే మొత్తం విద్యార్థుల సంఖ్య 9 లక్షలు. వివిధ రాష్ట్రాలలో ఇప్పుడు మొత్తం 1400 పాఠశాలలకు యీ పథకం వర్తింప చేయబడుతుంది.

ఈ సంస్థలో రెండవ శిక్షణ తరగతి జూన్ 15 వ ప్రారంభం అవుతుంది. సంస్థలో చేరగోరే అభ్యర్థులు కనీసం మెట్రిక్ ప్యాసై ఉండాలి అయితే అంతకంటే గొప్ప అర్హతలుగల విద్యార్థులకు మామూలుగా ప్రాధాన్యము ఇవ్వబడుతుంది.

—

శ్రీరామ కుమారవర్మ విడుదల

హైదరాబాద్, జూన్ 4

శ్రీ కొల్లి రామకుమార వర్మ మే 30 వ తేదీన నూతిలీడులో గ్లూకోజు నీరుత్రాగి నిరాహార దీక్ష విరమించిన తర్వాత మర్నాడు తియ్యవారింజ రసం, మామిడిరసం మజ్జిగ పుచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన ఆరోగ్యం మామూలుగా ఉంది. జూన్ 1 వ తేదీన ఆయనను అతని స్వంతపూచీపై జైలుమీద మేజిస్ట్రేటు విడుదల చేశాడు. తరువాత ఆయన తన స్వగ్రామమైన కనుమూరు వెళ్ళారు.

శ్రీ వర్మ. ఉయ్యూరు పాలిటెక్నిక్ విజయవాడకు తరలించడం పట్ల నిరసనగా నిరాహారదీక్ష బూనడం జరిగింది.

ఝాన్సీ జిల్లాలో వడదెబ్బకు 9 గురి మృతి

ఝాన్సీ, జూన్ 4

ఝాన్సీ జిల్లా వివిధ ప్రాంతాల నుండి యిచటికి అందిన సమాచారాలనుబట్టి 3 గురు స్త్రీలతోసహా 9మంది వడదెబ్బవలన మరణించారని తెలిసినది. గత 7,8 రోజులనుండి ఝాన్సీ జిల్లాలో తీవ్రమయిన యెండలున్నవి. కావులు. వెరువులు ఎండిపోవుట కారణంగా యిందినవి.

మీ వయస్సు 37 సంవత్సరములు ఉన్న

మీమొక్క చూపు మంచిగ వున్నట్లు అవుతె మీరు మీయొక్క కంటి నుంచి బక అరుగు దూరములో పెట్టి ఈ క్రింద వున్న మేటరు చదువుకునేది



మీరు వెనకటివలె దగ్గరి నుండి చిన్న అక్షరములను చదువగలారా? ఎప్పుడైనా పాయంకాలము చదువుతుండగా కొన్ని అక్షరపంక్తులు 2, 3 పేజీల్లో కాలము మీ దృష్టినుండి అదృశ్యమైనట్లు అగునా? లేక చదువునపుడు తలనొప్పి, తల భారమని పించునా? మీకు బట్టలు కుట్టుటలో కష్టమని పించునా? సూదిలో దారము పెట్టగలారా? తియ్యము ఇతర భాగ్యములు ఏరుటలో కష్టమనిపించునా? లేక చదువుటలో శ్రమనిపించునా?

ఒకవేళ ఇట్లయిన యెడల యిదే మంచి సమయము మీ కళ్లకు పరీక్షింపజేసి తగు కంటి అద్దములు చేయించుకొనివాడవలెను కంటి పరీక్ష మాత్రమే పరిపోదు. కంటి అద్దము (లెన్స్) ఎన్నికకుకూడా ప్రఖ్యాత నేత్ర వైద్యుని వలనో అవసరము. వీరిలవలనో పరీక్షపించ వలెను. చేదేశపుప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్ గారితో సంప్రదించండి.

మేకేర్ షోరూం
డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్
జనతా ఆప్టిష్యన్
నిజాంపాహిరోడ్, హైదరాబాద్.
ఫోన్ నెం: 5141.
మహిళలకు ప్రత్యేకవర్గా ఏర్పాటు కలదు.

వివేకవర్ధని కళాశాల

ఆర్ట్స్, కామర్స్, సైన్సు
గౌలీగూడ, హైదరాబాద్-దక్కన్.

ఈ కళాశాల 8రిగి 12-6-1961 నుండి కెయువబడి ఉదయం, సాయంత్రము తరగతులు నడుపబడును. కళాశాల వివిధ తరగతులలో ప్రవేశము 5-6-1961 నుండి ప్రారంభించబడును. దిగువ కోర్సులలో ఇంగ్లీషు మీడియముద్వారా బోధన జరుగును.

(1) ప్రీ యూనివర్సిటీ కోర్స్ (హ్యూమానిటిస్) ఎకనమిక్స్, కామర్స్, సివిక్స్.
(2) ప్రీ యూనివర్సిటీ కోర్సు (సైన్సు)-(ఎం పి. సి. & బి. పి. సి.)
(3) బి. ఎస్. సి. మొదటి సంవత్సరం (3 సం॥ డిగ్రీకోర్సు)
(I) కెమిస్ట్రీ, బాటనీ & జూలజీ.
(II) లెక్కలు, ఫిజిక్స్ & కెమిస్ట్రీ.
(4) బి. ఎ. మొదటి సంవత్సరం (3 సం॥ డిగ్రీకోర్సు) ఎకనమిక్స్, పొలిటికల్ సైన్సు & పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్.
(5) బి. కామ్. మొదటి సంవత్సరం (3 సం॥ డిగ్రీకోర్సు) అడ్వాన్స్‌డ్ అకౌంటెన్సీ మరియు ఆడిటింగ్‌తో కామర్స్

మహిళలకుకూడా ప్రవేశము గలదు. ప్రవేశమునకుగల ఫారము మరియు ప్రాస్పెక్టస్‌లు 0-25 న. పై. చెల్లించిన పనిరోజులలో కాలేజీ కార్యాలయమునుండి పొందవచ్చును.

[A. A.]

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు ప్రకటన

దిగువ పనులకు సీల్డు టెండర్లు పి డబ్ల్యు. డి. రిజిస్టరు కంట్రాక్టర్లనుండి, పేరొందిన ఫరములనుండి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	కంట్రాక్టు ఫారం	ధరావతు సొమ్ము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	పని ముగింపవలసిన కాలము
1.	హైదరాబాదులోని అలియాబాద్ వద్ద (12 H. Cs మరియు 10 P. Cs) క్వార్టర్సు-పోలీస్ బిల్డింగ్స్ నిర్మాణం కొరకు.	రు. 1,66,900 - 00	కె-2 ఫారం పీస్‌వర్క్	రు. 4,200/-	రు. న.పై. 11-25	10 నెలలు (పది నెలలు)

1. టెండర్లు 29-6-1961 సా॥ 3-30 గంటల వరకు తీసుకొనబడును.
2. టెండర్లు తేది 29 6-'61 సా॥ 4-00 గంటలకు దిగువ సంతకమువారిచే తెరువబడును.
3. రేట్సు, షెడ్యూలు, స్పెసిఫికేషన్లు మున్నగు టెండరు ఫారములు, ఆఫీసు రోజులలో 19-6-'61 నుండి 28 6-'61 వరకు పైన తెలిపిన ఖరీదులకు అమ్మబడును.
4. అగ్రిమెంటు బాండుపై సంతకంచేసిన తేది నుంచి 10 నెలలలోగా పని పూర్తి చేయవలెను.
5. ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్లుచూపిన కంట్రాక్టర్లే టెండరు పెట్టుకొనగలరు.
6. పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.
7. టెండర్లను పనులకు పూనుకోగల కార్యత నగరము బయట నివసించే కంట్రాక్టర్లపైననే యుండును టపాద్వారా జరిగిన ఆలస్యమునకు యేవిధమైన బాధ్యత యీ కార్యాలయముపైన వుండదు. టెండర్లు డాక్యుమెంట్ల విలువ దరఖాస్తుపంపు సమయమున ఎం. ఓ. రసీదుకూడా పంపవలెను.

సం. (టి. వీర్నాథ్ రాయ్)
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్.

నగర వార్తలు

ముల్కీ అభ్యర్థుల వయోనిబంధనల సడలింపు

తెలంగాణాలోని ముల్కీ అభ్యర్థులకు వయః పరిమితి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వయోనిబంధనలను సడలిస్తూ 1959 ఆగస్టు 5 నాటి ఉత్తర్వును జారీ చేసింది. దాని దృష్ట్యా యేర్పడ్డ అవకాశమును మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ ప్రభుత్వం కొత్తగా ఉత్తర్వులు చేసింది. మొదటి ఉత్తర్వులో పెట్టిన గడువు ఈ సంవత్సరం మధ్యలో ముగుస్తుంది.

మేయర్ వద్దకు ఆర్. టి. సి. సంక్షేమ సంఘ సభ్యుల రాయబారం

అజామాబాద్ ఆర్ టి.సి. కాలనీ సంక్షేమ సంఘసభ్యులు హైద్రాబాద్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్‌ను కలుసుకొని కాలనీ వాసులు తమ ప్రాంతంలోని రోడ్డు సరిగా లేనందువల్ల యిబ్బందులకు గురిఅవుతున్నారని వివరించి ఆభాగంలో ఒక రేడియో స్టేషను, పార్కును, పిల్లలకు ఆటస్థలాన్ని యేర్పాటు చేయవలసిందని అభ్యర్థించారు.

మేయర్ యీ ప్రతినిధులు చెప్పిన విషయాలను సావధానంగా విని వాటిని పరిశీలించగలమని హామీ యిచ్చారని తెలుస్తున్నది.

("ఫ్లి" 175 సి. సి.) లాంబ్రెట్టా!



రివర్స్ గేర్‌తో త్రీ వీలర్ ఛాసిస్
గరిష్ఠ శక్తి 7 బి. హెచ్. పి. 4,750 ఆర్. పి. ఎమ్.
గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్స్ గంటకు 38 (ఎమ్. పి. హెచ్.)
ఫ్యూయల్ కన్‌సంప్‌షన్ 28.5 కిలోమీటర్లు పి.ఎల్.టి. (80 ఎమ్. పి. జి.)
టాంక్ శక్తి: 11.5 ఎల్. టి. (2½ గ్యాలన్లు)

ఆటోరిక్షాలకు రవాణాయొక్క చిన్న కార్గోలకు యిముడ్చుటకు తగియున్నది.

రు. 400/- వంపిన ఆర్డర్లు రిజిస్టర్ చేసుకోబడును.
అందజేయవలసినగడువు స్వల్పము. ప్రభుత్వ శాఖలకు, పెద్ద వ్యాపార సంస్థలకు, పారిశ్రామిక సంస్థలకు ప్రాధాన్యం యివ్వబడును.
ఇతర వివరములకు సంప్రదించండి:-

ఇండియన్ కమర్షియల్ కంపెనీ
ప్రయివేట్ లిమిటెడ్.
గన్‌ఫౌండరీ బిల్డింగ్, మహాత్మాగాంధీ రోడ్ సికింద్రాబాద్.
రిజిస్టర్డు ఆఫీసు: 45-47, ఎస్ప్లోలేడ్, ఫోర్టు- బొంబాయి
టెలిఫోన్: బ్రాంచి మేనేజర్: 78774. వర్క్‌షాప్ & స్టోర్స్: 74774.
(Saba)

హైదరాబాద్ యునైటెడ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

వాటాదార్లకు నోటీసు

కంపెనీ వాటాదార్ల 18వ వార్షిక సర్వసభ్య సమావేశమును కంపెనీ ప్రధాన కార్యాలయం బర్మన్ బిల్డింగ్, గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ నందు 28-6-1981 బుధవారం సా॥ 4-0 గం. జరుపబడునని ఇందుమూలమున తెలుపనైనది.

సమావేశపు ఎజెండా దిగువ నుదాహరించ బడినది:

1. గత సంవత్సరాంతమునకు డైరెక్టర్ల రిపోర్టు, రెవెన్యూ అకౌంట్స్, లాభనష్టముల అకౌంట్ మరియు లాభ, నష్టముల అంచనా అకౌంట్ మరియు 31-12-1960 వరకు బ్యాలన్స్ షీట్ ఆంగీకరించి పరిశీలించుట.
2. రిటైరగుచున్న రాజా బంకట్‌లాల్ గోపికిషన్, కె. ఎస్. గోపాలన్ మరియు రాజా గోవర్ధన్‌లాల్ పిట్టీల స్థానే డైరెక్టర్ల నియమించుట. వీరు ముగ్గురు తిరిగి ఎన్నికకు అర్హులు.
3. 1961 సంవత్సరమునకు ఆడిటర్ల నియమించి, వ్రతిఫలము నిర్ణయించుట. మెసర్స్: ఎస్. జి. దస్తగిర్ అండ్ కంపెనీ, ఛార్టర్డ్ అకౌంటెంట్స్ హైద్రాబాద్‌వారు రిటైరగుచున్నారు.
4. కంపెనీ ఆడిటర్లుగాక యోగ్యులైన వారిని కంపెనీ యొక్క బ్రాంచి కార్యాలయములలో ఆడిట్ కొరకు దిగువ తీర్మానమును పరిశీలించి, అవసరమయ్యే యెడల మార్పుచేసి లేక యథాప్రకారముగా ఆమోదించుట.

"సమయానుకూలము డైరెక్టర్ బోర్డుచే తీర్మానించు ప్రకారము ఇటుపైన తెరవబడే కొత్త బ్రాంచీలు లేక ప్రస్తుతము నడచుచున్న బ్రాంచీలలో 1961 డిసెంబర్ 31 తేదీతో అంతమయ్యే అకౌంట్ల ఆడిట్ కొరకు, నిబంధనలు, షరతులపైన కంపెనీ ఆడిటర్లతో సంప్రదించి యోగ్యులైన వారిని నియమించుటకు డైరెక్టర్ల బోర్డుకు అధికారము గలదని ఇందుమూలమున తీర్మానించనైనది."

5. దిగువ ప్రకారము చదువుటకు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ నెం. 180 ఆర్టికల్ మార్పుట.

"సర్వసభ్య సమావేశములో నిశ్చయించకుండా డైరెక్టర్ల సంఖ్య 7కు తక్కువ కాకను 9 మందికి ఎక్కువ కాకుండా వుండకూడదు."

ప్రత్యేక తీర్మానముగా చర్చించ బడును.

కంపెనీ వాటా మార్పు పుస్తకములు 14-6-81 నుండి 28-6-1981 వరకు రెండు రోజులు కలిపి మూసియుంచ బడును.

కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును లేదా తన బదులు ప్రాక్సీని నియమించు కోవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడయి వుండనవసరములేదు.

డైరెక్టర్ల బోర్డు అనుమతిన
(జి. నరసింహ)
అక్టింగ్ మేనేజర్.

హైద్రాబాద్ (ఆం-ప్ర)
31-5-1961

వివరణాత్మకమైన జాబితా:

అంశము నెం. 4: 1960 కంపెనీ (సవరణ) చట్టపు 228 సెక్షన్ నిబంధనల ననుసరించి మార్పు చేయబడిన విషయములో బ్రాంచి కార్యాలయముల ఆడిట్ ఏర్పాట్లు చేయుటకు బోర్డుకు సర్వసభ్యామోదము అవసరము.

అంశము నెం. 5: బోర్డు ప్రస్తుత సంఖ్య పెంచుటకు పరిశీలించబడుచున్నది. సవరణ ప్రతిపాదింపనైనది.

హెచ్.ఎస్.ఎస్.సి. మల్టీపర్పస్ ఫలితాలు

(1 వ పేజీ తరువాయి)

ద్వితీయ శ్రేణి

11 21 28 33 35 40 41
47 50 51 57 64 66 68 70
74 80 82 83 84 118 21 22
23 24 25 26 27 29 32 41
45 56 69 76 95 201 13 30
34 42 43 304 35 39 40 44
48 59 61 82 99 400 1 3
6 9 10 14 15 19 31 37 54
84 89 93 500 1 18 19 20
22 25 26 27 33 36 37 41
42 43 49 50 71 72 75 83
90 92 602 3 22 26 28 36
50 53 56 62 64 65 66 83
84 88 91 93 709 11 12
14 15 17 89 92 94 96 801
19 20 43 45 47 48 49 50
51 52 53 57 58 74 79 83
85 89 93 98 903 4 6 10
12 13 25 35 37 42 43 52
61 66 76 80 81 83 87 89
95.
1001 2 3 26 27 58 61
78 79 80 86 96 1105 6 8
9 10 15 16 19 20 21 23
24 25 26 29 30 34 36 37
39 40 43 45 47 48 49 1234
35 38 39 49 52 53 65 68
69 70 75 81 89 93 98 99
1304 9 10 17 21 27 28 44
45 46 66 75 81 84 85 86
89 1409 17 33 34 35 41
42 46 48 49 57 68 69 74
84 86 87 89 92 98 1500 3
10 12 14 18 21 23 24 26
29 31 32 43 47 50 52 58
61 62 64 66 74 80 85 86
91 97 98 1607 12 14 17
18 19 21 22 26 28 32 46
50 55 58 64 70 71 73 79
80 81 82 84 86 92 93 95
98 1703 6 15 19 20 26
28 29 30 31 32 33 35 36
39 40 41 42 43 49 50 51
55 61 62 64 69 70 73 75
83 84 85 86 96 1801 10
11 13 16 32 37 44 48 49
50 51 56 60 62 65 66
67 68 70 73 75 76
79 83 86 87 88 89 90 92
93 1903 6 7 8 12 18 21
26 39 40 41 42 44 45
46 48 49 50 51 53 54
55 56 66 67 69 71 72
82 84 87 88 89 90 91
93 94 95 98 99.
2001 2 7 12 13 16 18
22 23 25 26 29 32 33 34
36 38 82 83 2115 34 38
39 40 50 52 57 59 60 61
62 67 80 2211 27 49 50
54 69 84 86 90 92 94 97
99 2303 7 14 18 21 26 27
28 29 30 31 32 33 34 35
39 46 48 54 55 58 60 61
65 66 67 68 69 75 79 85
93 96 2402 3 8 9 14 18
19 20 21 24 25 29 32 34
37 38 40 43 44 45 46 48
49 51 52 53 54 56 57 58
59 68 72 84 85 86 87 88
92 94 97 98 99 2501 2 3
4 5 10 11 12 14 15 16 17
18 20 21 26 28 29 30 31
33 35 38 39 40 41 42 43
44 45 46 47 54 55 56 57
58 59 61 63 64 65 66
69 71 75 77 81 83 84
86 87 89 95 97 99 2601
3 6 7 8 12 13 17 20 22 23
25 27 29 30 33 37 40 41
44 48 50 63 64 65 66 68
69 70 75 77 78 81 82 84
90 94 97 98 2702 3 4 6 9
17 18 19 29 31 32 35 36
37 40 43 47 54 57 60 62
64 69 71 73 74 75 77 79
81 84 87 89 90 91 93 96
98 99 2803 4 5 7 9 12 16
17 18 19 22 24 25 27 28
29 30 31 39 40 42 44 46
47 50 56 58 59 62 63 64
66 72 74 76 80 83 87 92
93 95 2903 4 5 6 7 11 12
1418 28 29 34 35 36 39 42
47 50 51 52 53 57 58 59
60 61 62 63 64 65 66 67
68 69 70 71 72 73 74 75
76 77 78 79 80 3420 27
29 30 31 3511 23 3829 47
86 3928 68 75 90 91.
4174 4386.

తృతీయ శ్రేణి

20 22 29 30 32 43 49
56 8 65 67 69 71 72 73
77 78 79 81 93 99 103 4 5
6 8 17 19 20 28 31 64 70
74 75 78 80 82 85 205 6 7
10 37 39 40 44 94 301 16 17
22 42 49 50 53 57 62 76
89 420 25 40 63 67 68 70
75 82 85 507 11 30 31 32
34 38 47 73 80 85 87 94
97 605 13 14 16 30 33 47
52 57 58 60 61 78 80 82 86
87 89 92 94 97 98 700 4 7
10 13 16 19 20 804 15
25 28 30 34 35 46 59 62
63 65 68 76 77 92 909 16
18 19 21 31 32 33 40 41
47 48 53 58 60 64 71 72
77 78 79 84 85 88 92 98
1005 9 10 16 19 33 37
38 39 42 45 46 49 50 51
52 57 59 62 64 67 68 70
72 83 89 90 95 97 98 1100
4 11 13 22 31 33 35 38 41
46 50 51 1251 84 90 95 96
1305 15 19 55 65 74 76 79
82 83 1407 19 40 47 66 75
76 88 91 1507 17 22 27 28
33 36 37 39 44 67 68 72
76 77 79 84 94 96 1604 5 6
8 9 10 11 20 24 36 39 44
45 48 51 54 60 68 72 77
87 96 97 99 1701 8 9 10
1807 14 29 41 43 54 59 77
80 81 82 91 94 95 98 99
1901 5 9 10 13 16 20 22
37 43 62 92 96 97.
2003 8 52 72 74 4 85
87 2114 19 29 31 32 45
48 63 65 66 69 70 71 77
79 86 94 2206 7 8 10 45
46 47 48 61 64 66 67 74
75 79 81 87 88 95 96 98
2300 4 5 6 11 13 16 19
20 22 24 41 43 45 53 57
59 62 64 70 71 72 73 74
78 80 81 87 90 97 2404
5 10 11 13 22 23 26 35
39 47 55 60 62 64 65 67
80 83 90 95 2506 9 19 25
34 36 37 51 60 62 67 72
73 78 80 93 96
2602 14 15 18
21 26 34 35 46 47 49 51
53 57 73 74 76 79 80 83
85 87 93 99 2705 15 16
20 21 22 23 26 30 33 34
39 41 45 49 52 65 67 72
76 85 92 94 95 97 2802
13 26 33 37 41 43 49 55
60 68 73 75 82 90 94 98
2910 17 20 21 25 38 40
43 45 46 54 55 56
3125 3240 3419 21 24
25 26 28 38 45 50 99 3502
9 16 18 20 24 3623 24
3757 62 3828 3927 93.
4032 34 4146 49 62 68
76 4203 36 39 66 68 75
76 91 4322 50 54 55 56
69 77 79 80 93 4436.

తృతీయ శ్రేణి [కంపార్టుమెంటల్]

2987 88 93 95.
3006 10 11 13 17 18
19 20 23 24 54 56 62 67
74 90 93 94 3157 60 61
73 77 78 82 83 84 85
89 92 95 97 98 3213 16
24 30 31 34 36 39 91
3300 4 8 10 32 33 41 43
48 54 55 57 61 64 78 80
3406 8 12 15 52 60 62 66
67 69 70 72 88 91 94 97
3545 72 73 74 78 82 84
88 89 90 92 94 95 96 97
98 99 3600 1 2 3 4 5 6
7 8 9 18 32 33 34 35 39
40 3716 19 24 27 28 29
30 31 35 37 38 39 40 42
45 46 47 48 49 88 99 3801
2 3 4 5 6 9 10 11 12 13 14
15 17 18 19 21 22 23 39
40 43 45 64 73 74 75 76
77 79 80 81 82 83 98
3903 5 7 12 14 16 17 21
22 25 35 36 37 39 41
43 44 45 46 47 52 54 55
56 59 61 65 70 71 74 82
83 85 89 94 95 97 4000.
3 4 5 6 7 8 12 13 14 15
16 20 21 23 24 25 26 27 29
30 37 39 41 42 46 51 53
54 55 58 59 61 68 73 75
84 88 90 4100 4 5 23 37
38 39 41 93 95 97 99 4227
32 48 54 55 58 65 87 96
97 4308 9 18 32 61 65 67
72 4409 21 24 26 27 28
33 34 35 42 46 47 52 54
55 58 59 60 67 68 71
72 73

నోటు: ఈదిగువ అభ్యర్థులు సకల్ చేశారన్న అనుమానమున్నందున ఫలితాలు ఆపివేయబడినవి:

245 నుండి 292 346 47
69 71 643 721 నుండి 731
33 నుండి 87 812 1152 నుండి
1207 9 నుండి 27 86 1332
33 35 నుండి 37 39 నుండి 41
47 నుండి 54 56 57 61 నుండి
64 67 నుండి 71 93 నుండి 97
1404 10 నుండి 15 20 21 23
1511 2102 2229 3099 3100
3106 నుండి 12 3221 22 3366
నుండి 77 79 81 నుండి 92 3641
నుండి 44 46 నుండి 72 74 నుండి
82 3753 54 56 69 97 98
3800 3930 4241.

ఈ దిగువ అభ్యర్థుల రికార్డులు ఆయా పాఠశాలల నుండి అందనందున ఫలితాలు ఆపివేయబడినవి:

96 109 46 47 52 53 623
826 934 36 86 1006 11 54
1494 1635 49 2187 2301
12 25 52 98 2508 94
2724 2821 96 2986
3297 3344 45 51
3443 74 3512 79 3617
3913 19 20 24 4022 33 70
4135 4323 51.

అభ్యర్థుల సర్టిఫికెట్లు (రికార్డు బుక్కులు) ఆయా పాఠశాలలకు 10 రోజులలో పంపబడుతాయి.

ఈ పరీక్ష ప్రొవిజనల్ సర్టిఫికెట్లు యివ్వబడవు. మైగ్రేషన్, వయస్సు సర్టిఫికెట్లకు మార్కులమెమొరాండం సర్టిఫైడ్ కాపీలకు నిర్దేశించిన ఫీజు చాలాన్లతోకూడిన అభ్యర్థన పత్రాలు 1961 జూన్ 16 నుండి స్వీకరించబడును.

సప్లిమెంటరీ పరీక్షకు అభ్యర్థన పత్రాలు ఎపుడు దాఖల్ చేయాలో తర్వాత ప్రకటింపబడును.

నెల్లూరు జిల్లాలో విద్యా వసతులు

నెల్లూరు, జూన్ 4

రానున్న విద్యా సంవత్సరములో నిర్బంధిత ప్రాథమిక విద్య ప్రవేశపెడితే నెల్లూరు జిల్లాలోని కనిగిరి విద్యామండలంలో 6-7 యేళ్ళ బాల బాలికలు, 33,371 మందికి పాఠశాలలలో ప్రవేశం లభిస్తుంది. ఈ కొత్త పథకం అమలుకు ప్రస్తుతం పనిచేస్తున్న 2512 మందికాక మరొక నూరుమంది ఉపాధ్యాయులు అవసరమవుతారు. వీరి నియామకంతో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:44 అవుతుంది. ఇంచుమించు ప్రతి గ్రామంలోను ఒక పాఠశాల యేర్పాటవుతుంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలములో ఈ మండలంలో మధ్యాహ్న భోజనం 28 కేంద్రాలలో ప్రవేశపెట్టారు. ఉదయగిరి పంచాయతీసమితిలోని మరి రెండు కేంద్రాలలో కూడా ఈ వసతిని ప్రవేశపెడితే నిర్ణయించిన లక్ష్యం పూర్తవుతుంది. ఇందుకవసరమైన నిధులను ఇదివరకే వివిధ పంచాయతీ సమితులకు జమచేశారు. ఈ ప్రాంతంలో ఉపాధ్యాయినుల గృహాలు 11 కేటాయించారు. వీటి నిర్మాణం పంచాయతీ సమితులు నిర్వహిస్తాయి. నిర్మాణానికి రూ. 25 వేలు కేటాయించారు. పాఠశాల భవనాల నిర్మాణానికిగాను 87500 రూపాయలు కేటాయింపబడినవి.

ఉపాధ్యాయుల నూతన వేతనాలను ఇంచుమించు అన్ని పాఠశాలలలోనూ (ప్రాథమిక) ప్రవేశపెట్టారు. విద్యావంతులలో నిరుద్యోగాన్ని తొలగించేందుకు ఉద్దేశించబడిన ఒక ప్రణాళికా పథకముక్రింద 90 ప్రాథమిక పాఠశాలలు తెరిచారు. కందుకూరు, కనిగిరులలోని సెకండరీ పాఠశాలలు హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చబడినవి. 90 మందికి వయోజన విద్యాబోధన పద్ధతులలో శిక్షణ యిప్పించారు. త్వరలోనే వయోజన విద్యా కేంద్రాలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకొంటున్నారు. 86 మంది విద్యార్థినులకు ఉచితవిద్యా వేతనాలు ఇచ్చారు.

పరిపాలనా సౌలభ్యంకోసం నెల్లూరు జిల్లాను రెండు విద్యామండలాలుగా విభజించడం జరిగింది. కనిగిరి కేంద్రంగాగల మండలం లో దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి, కావలి తాలూకాలు చేర్చబడినాయి.

పశ్చిమబెంగాల్ ప్రాథమిక ఉపాధ్యాయుల వేతనాభివృద్ధి

కలకత్తా, జూన్ 4

గత ఏప్రిల్ నుండి పశ్చిమ బెంగాల్‌లోని 70 వేల ప్రాథమిక ఉపాధ్యాయులు తమ వెలపరి వేతనాలలో 8 రూపాయల ఇంక్రిమెంట్ పొందనున్నారు. పశ్చిమ బెంగాల్ మంత్రిమండలి వీరివేతనాల హెచ్చింపునకు నిర్ణయం తీసుకున్నది.

మార్కెట్లబిల్లు సెలక్టు కమిటీ

హైద్రాబాదు, జూన్ 4

1961 వ సం.పు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయోత్పత్తులు, పశువుల మార్కెట్లబిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్టు కమిటీ తొలి సమావేశం హైద్రాబాదు శాసనసభా భవనాలలోని కమిటీ గదిలో 1961 జూన్ 14 వ తేదీ సాయంత్రం 8 గం. లకు జరుగుతుంది.

సిక్కిం మహారాజు శ్రీ నెహ్రూ సంభాషణలు

న్యూఢిల్లీ, జూన్ 4

సిక్కిం రక్షణ, అభివృద్ధి ప్రణాళికలను గూర్చి నిన్న సిక్కిం మహారాజు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో కలిసి చర్చించారు.

గత మంగళవారం యిచటికి విచ్చేసిన మహారాజ కుమార్ విదేశాంగ శాఖ కార్యదర్శితో యింతవరకు రెండు పర్యాయాలు కలిసి చర్చలు జరిపారు. జూన్ 8 వరకు ఆయన యిచట ఉంటారు.

ఈ దిగువ అభ్యర్థుల రికార్డులు ఆయా పాఠశాలల నుండి అందనందున ఫలితాలు ఆపివేయబడినవి:

96 109 46 47 52 53 623
826 934 36 86 1006 11 54
1494 1635 49 2187 2301
12 25 52 98 2508 94
2724 2821 96 2986
3297 3344 45 51
3443 74 3512 79 3617
3913 19 20 24 4022 33 70
4135 4323 51.

అభ్యర్థుల సర్టిఫికెట్లు (రికార్డు బుక్కులు) ఆయా పాఠశాలలకు 10 రోజులలో పంపబడుతాయి.

ఈ పరీక్ష ప్రొవిజనల్ సర్టిఫికెట్లు యివ్వబడవు. మైగ్రేషన్, వయస్సు సర్టిఫికెట్లకు మార్కులమెమొరాండం సర్టిఫైడ్ కాపీలకు నిర్దేశించిన ఫీజు చాలాన్లతోకూడిన అభ్యర్థన పత్రాలు 1961 జూన్ 16 నుండి స్వీకరించబడును.

సప్లిమెంటరీ పరీక్షకు అభ్యర్థన పత్రాలు ఎపుడు దాఖల్ చేయాలో తర్వాత ప్రకటింపబడును.

లేఖావళి

చిక్కడపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనము దుస్థితి

ఆర్యా!

చిక్కడపల్లిలోని ప్రభుత్వప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్యకు తగినంత విశాలముగా భవనము లేకపోవుటచే చాలామంది విద్యార్థులకు ప్రవేశము లభించుట దుర్లభముగా యున్నది అంటేకాక, ముఖ్యముగా యీ భవనము శిథిలావస్థలో యుండి చాలా ప్రమాద స్థితిలో యున్నందున, వర్షాకాలములో భవనము పడిపోగలదను భయముతో ఉపాధ్యాయులు పిల్లలను యింటికి పంపివేయవలసి వచ్చుచున్నది. ప్రమాదస్థితిలో యున్న యీభవనములో పాఠశాలను నడుపుట ఏమాత్రం సమంజసము కాదు ఈవిషయమును రెండు,మూడు సంవత్సరములనుండి ప్రభుత్వ దృష్టికి తేబడుచున్నప్పటికీ, ఇంతవరకుస్కూలు బిల్డింగ్ మాత్రు జరగలేదు. కావున ప్రభుత్వమువారు దయతో పాఠశాలలు తిరిగి తెరచువరకు యీవిషయములో చర్య తీసుకోబడునట్లు చూచుటకై కోరుచున్నాను

ఇట్లు
చిక్కడపల్లి వి.వి. రామనర్సయ్య
4-6-81

టైపులోయర్ గ్రేడ్ పరీక్షలో రెండవ పత్రము

ఆర్యా!

1931 ఏప్రిల్ ఆంధ్రప్రదేశ్ టైపులోయర్ గ్రేడు పరీక్ష రెండవ పత్రములు యీ సంవత్సరము నూతన పంథాతో వర్గమున కొక పత్రము నిచ్చుటచే విద్యార్థులకు సుగమముగానే యున్నది. కాని చాలాఎక్కువ తప్పులతోను, తెలియనిచేతివ్రాతతోను, స్కూలుపైనలు విద్యాప్రమాణమునకు నుంచి యుండుట చేతను, చాలామంది విద్యార్థులు అవ్వరు చేయలేక నిరుత్సాహము చెందిరి.

దయయుంచి విద్యార్థులకు ప్రభుత్వము తగు సహాయమొనర్చి, కృతార్థులను చేయించమనవి. ఇకముందు పరీక్షాపత్రములను యస్. యస్. యల్. సి. విద్యా ప్రమాణమున కనుగుణముగా నిప్పించగలందులకు కోరుచున్నాము.

ఇట్లు
గుంటూరు కె. వి. సుబ్బారావు.
4-6-81

రాక పోకలు

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు, జూన్ 6 వ రాత్రి 11-35 గంటలకు భాజీపేట నుండి బయలుదేరి విజయవాడ వెళ్ళి అక్కడ నుంచి గుంటూరు చేరుకుంటారు. 8 వ తేదీ సాయంత్రం మచిలీపట్నం చేరుతారు. 9, 10 తేదీలలో పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలోనూ, ఆతర్వాత విశాఖపట్నం, శ్రీకాకుళం, సింహాచలం పర్యటించి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

హోంశాఖా మంత్రి శ్రీ యం. నరసింగరావు జూన్ 7 నుండి 14 వరకు చేయనున్న మహబూబునగర్ జిల్లా పర్యటనను రద్దుచేసుకున్నారు.

పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు జూన్ 8 వ తేదీ రాత్రి 9-20 గంటలకు తైలుదేరి కర్నూలు వెళ్ళారు. అచటి నుంచి కడప వెళ్తారు. తరువాత శ్రీశైలం, నర్సారావుపేట, గుంటూరు, తెనాలి, మచిలీపట్నం, కొత్తపేట, కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, గుత్తి, ఉరవకొండ, పోర్నిణాచలంలలో పర్యటించి జూన్ 17 వ తేదీ ఉదయం 5-60 గంటలకు రాజధాని కి చేరుకుంటారు.

67 శాతం గ్రామీణ కుటుంబాలు

రాజస్థాన్‌లో సహకార పథకం క్రిందికి తేబడతాయట

జైపూర్, జూన్ 4

తృతీయ ప్రణాళికాంతమునకు గ్రామాలలో నివసించు కుటుంబాలలో 67 శాతం వరకు సహకార పథకం క్రిందికి తెచ్చుటకు రాజస్థాన్ ప్రభుత్వము నిర్ణయించిందని ఒక అధికార ప్రతినిధి నేడిచట విలేఖరులకు చెప్పారు.

సహకార రంగమునకు తృతీయ ప్రణాళికలో రు. 400 లక్షలు కేటాయించబడినవి.

కేంద్రం ప్రచురించిన పుస్తకాలు

న్యూఢిల్లీ, జూన్ 4

కేంద్ర కార్మిక ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖ తాలూకు ఉద్యోగ కల్పన శిక్షణశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం ప్రత్యేకంగా ప్రచురించిన కొన్ని పుస్తకాలలో అనువైన వృత్తులకోసం అన్వేషణ సాగించే యువతీ యువకులకు అవసరమైన సమాచారం అంతా లభ్యం అవుతుంది. వారు వృత్తులకు సంబంధించిన ఇలాంటి చిన్న పుస్తకాలు తొంభై ప్రచురించారు. స్కూళ్ళు, కాలేజీల నుంచి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు తగిన వృత్తులను ఎన్నికచేసి పెట్టడములో యీ పుస్తకాలు ఎంతో ఉపయోగిస్తాయి.

ఈ సారస్వతాన్ని స్థానిక ఎంప్లాయ్మెంటు ఎక్స్ఛేంజీల నుండిగాని, గ్రాడ్యుయేట్ల ఎంప్లాయ్మెంటు డైరెక్టర్ల నుండిగాని ఢిల్లీలోని పరిచయశాఖల మేనేజరు నుండిగాని తెప్పించుకోవచ్చును.

చైనా, పాకిస్తాన్, పోర్చుగల్‌లకు శ్రీ మీనన్ హెచ్చరిక

బొంబాయి, జూన్ 4

భారత సరిహద్దులపై దండయాత్రలు చేయటంలో చీనా పాకిస్తాన్‌లు సమానులేనని భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గత రాత్రి దక్షిణ బొంబాయిలోని శివాజీ పార్కులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు. చీనా పాకిస్తాన్‌లు సరిహద్దు సమస్యలపై జరుగనున్న సంప్రదింపులవల్ల యేమీలాభం చేది లేదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈ రెండు దేశాలు సరిహద్దుల విషయంలో భారతదేశం అవలంబిస్తున్న దృక్పథాన్ని సంప్రదింపులద్వారానే పరిష్కారం కావించుకోవాలని తీసుకొన్న నిర్ణయాన్ని అపార్థం చేసుకోరాదని చెబుతూ యీ రెండూ ఆక్రమించుకొన్న భారత భూభాగాలను తప్పనిసరిగా ఖాళీ చేయాలని లేకున్న భారతదేశంతో వీటికి వుండే స్నేహ సంబంధాలు భంగం కావటంవల్ల యేర్పడే పరిస్థితులను యెదుర్కొనుటకు సిద్ధపడటానికైనా నిర్ణయం తీసుకోవలసి వుంటుందని శ్రీ మీనన్ స్పష్టంచేస్తూ యీ ఆక్రమిత భారత భూభాగాలు కాశ్మీర్-జమ్మూ మహారాజా పాలనలో వుండేవని వీటిపై హక్కులను వదులుకోనరాదని ఒక వేళ వాటిలో కొన్నింటిని వదులుకొనుటకైనా భారత పార్లమెంటు ఆమోదం కావలసి వుంటుందన్నారు. గోవా వ్యవహారం కూడ ఆక్రమిత కాశ్మీర్, హిమాలయా సరిహద్దులను గురించి చైనా సాగిస్తున్న ఆక్రమ చర్యలను పోలివున్నదన్నారాయన. ఈ మూడు దేశాలు భారతదేశంమీద దురాక్రమణ చేసినవేనని శ్రీ మీనన్ వివరించారు. గోవా ప్రజలు పోర్చుగీసు పాలననుండి విముక్తి పొందటం ముందు జరగాలి. వారు కోరే సహాయాన్ని అందచేయడంలో నాగరికత గల ఏ దేశంకూడ వెనుకంజ వేయదని కేంద్ర రక్షణ మంత్రి చెప్పారు. లావోస్ సమస్యను గురించి జెనీవాలో జరుగనున్న మహాసభలో పాల్గొనుటకు వెళ్ళుతున్న శ్రీ కృష్ణమీనన్ మార్గ మధ్యంలో యిక్కడకు వచ్చారు.

జెనీవా (లావోస్) సమావేశంలో భారత ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరించేందుకు శ్రీ మీనన్ నేడు జెనీవా చేరినట్లు యీ రాత్రి వార్త చేరింది.

విషాహార కేసు మృతులసంఖ్య 18 కి పెరిగినవైనం

క్విలాన్, జూన్ 4

మరాఠాడి విషాహారకేసుకు సంబంధించిన 55 యేండ్ల వృద్ధ స్త్రీ మరణముతో మృతుల సంఖ్య 18 కి పెరిగింది. మిగతావారంతా కోలుకుంటున్నారు.

అంగోలాకు 1200 పోర్చుగీసు సైనికుల ప్రయాణం

లిస్బన్, జూన్ 4

పోర్చుగీసు నౌక "వెరాక్రుజ్" 1200 సైనికులతో, అదనపు ఆయుధ సామగ్రితో నిన్న లిస్బన్ నుండి బయలుదేరి అంగోలాకు వెళ్ళింది

తలలకు తెల్లరిబ్బనులు తప్పయేవిధమైనదుస్తులు ధరించనివన్నులు మొన్న ఉత్తర అంగోలా అంబ్రిజ్ ప్రాంతక్షేత్రంపై దాడి చేశారని పోర్చుగీసు వార్తా సంస్థలునివేదికలు వెల్లడించింది. క్షేత్ర రక్షకులు ఎదిరించగా ఇద్దరు యూరోపువారు, నలుగురు శ్వేతేతరులు ఘర్షణలో చనిపోయారట

మొన్న డంబా గ్రామంపై దాడి చేసినవేళకొంది విప్లవకారులను తరిమివేయుట జరిగిందట. విప్లవకారులు యూనియన్ ఆఫ్ పీపుల్స్ ఆఫ్ అంగోలా ఉమ్మడిగా వారైయుంటారని భావించబడుచున్నది

ప్రకటన

తేది 11-5-61న హైదరాబాదు వయా సిద్దిపేట నుంచి ఆలేరువెళ్లే పగలు 3 గంటల బస్సులో బి. వెంకటరామారెడ్డి ప్రెసిడెంటు, అల్వాబాదుగారిది బ్యాగు మరియు కొన్ని ముఖ్య కాగితములు మరచినారు. ఆ కాగితములను ఈక్రింది అడ్రసుకు అందజేసినవారికి రు. 50లు బహుమతి యివ్వబడును.

శ్రీ బండి వెంకటరామారెడ్డి
ప్రెసిడెంటు
పోస్టు నెం. 948 అల్వాబాద్
కాః మేడిచర్ల.

4 వ సంయుక్త వారము
మహేంద్రా పిక్చర్సు వారి
కృష్ణ ప్రేమ

సంగీతం: పెండ్యాల.
కాః జమున, ఎస్. వరలక్ష్మి, గిరిజ, బాలయ్య, రేలంగి, కెః

కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ నిజామాబాద్
ఆటలు: 6-15, 9-10.
శ్రీనివాస్ - వరంగల్
—శ్రీ ఫిల్మ్స్ పంపిణీదారు.

4 వ సంయుక్త వారం!
వీనస్ పిక్చర్స్:
నజ్రాన

కాః రాజ్‌కపూర్, వైజయంతిమాల, ఉషాకిరణ్, ఆగా

జమ్‌ఖుద్ మహల్
హైద్రాబాద్. (ఏర్పాండ్)
ఆటలు: 12-30, 4-00 9-0 గం॥
అజంతా
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-45
మరియు
న్యూమదన్ విజయ
గుల్బర్గా. గాంధీ.
రాజరాజేశ్వరి-వరంగల్.
—మూవీస్ ప్రదర్శకులు